విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 334 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | ఆదివారం 26 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




మొక్కజొన్నపై కేంద్రంతో

## చర్చిస్తున్నాం..

త్వరలో అనుకూల నిర్ణయం

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

మొక్కజొన్న కొనుగోలుపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో చర్చిస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. త్వరలో రైతులకు అనుకూల నిర్ణయం తీసుకోబోతున్నామని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి కింద రైతుల్ని ఆదుకుంటుందని చెప్పారు.

వివరాలు 2లో..



## గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అస్వస్థత

ఆసుపత్రిలో చికిత్స అనంతరం తిరిగి లోక్‌భవన్‌కు రాక

వర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ శనివారం అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ఐదున్నర గంటల సమయంలో ఆయన్ను హుటాహుటిన తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు.. కిడ్నీలో రాయి ఉన్నట్లు గుర్తించారు. శస్త్రచికిత్స చేసి దాన్ని తొలగించాల్సి

వివరాలు 2లో..



# సంపద సృష్టికి సంస్కరణలే పునాది

అవార్డులతో పాటు పెట్టుబడులూ ఏపీకి రావాలి

ఎకనమిక్ టైమ్స్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో చంద్రబాబు

'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025' పురస్కారం అందుకున్న సీఎం



**వివిధ రంగాల్లో సంస్కరణలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవడం ద్వారా ఏపీకి పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. 'సంపద సృష్టికి సంస్కరణలే పునాది. వాటికి అనుగుణంగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విజన్ 2020 అమలు చేశాం.**

అప్పటి ఫలాలే ఇప్పుడు హైదరాబాద్ చూస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనే విధానాల ద్వారా సుపరిపాలన అందిస్తున్నాం. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ ఆగ్రానమి లాంటి సేవల్ని అందిస్తున్నాం' అని వివరించారు. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఆర్థిక సంస్కరణలకు ముందు, తర్వాత భారతదేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని చెప్పారు. శనివారం ముంబయిలో జరిగిన ఎకనమిక్ టైమ్స్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025' అవార్డును కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా అందుకున్నారు. 'ఈ అవార్డు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు మరికొన్ని పెట్టుబడులు రావాలని కోరుకుంటున్నా. పరిశ్రమల ఏర్పాటుకు వేగవంతంగా అనుమతులు ఇస్తున్నాం. వివిధ రంగాల్లో

పెట్టుబడులకు రాష్ట్రంలో విస్తృత అవకాశాలున్నాయి. త్వరలో మీరంతా ఏపీకి రావాలి' అని సదస్సుకు హాజరైన పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**అమరావతి ద్వారా మరో నగర నిర్మాణ అవకాశం**

రాజధాని అమరావతి ద్వారా మరో నగర నిర్మాణం చేసే అవకాశం తనకు దక్కిందని చంద్రబాబు పేర్కొన్నారు. 'భవిష్యత్ నగరంగా,

వివరాలు 2లో..

ఏపీ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ లీసా

## గిల్ ప్రమాణ స్వీకారం...

## చంద్రబాబు శుభాకాంక్షలు

- ఏపీ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం
- హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియామకం
- రాజ్‌భవన్‌లో ఆమెతో ప్రమాణం చేయించిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- సీజేగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ గిల్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు




ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లీసా గిల్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో ఏపీ హైకోర్టు చరిత్రలో ఆమె తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నిలిచారు. అమరావతిలోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమెతో ప్రమాణం చేయించారు.ప్రమాణ స్వీకారానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు, జస్టిస్ లీసా గిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైకోర్టుకు తొలి మహిళా సీజేగా నియమితులైనందుకు ఆమెను అభినందించారు.జస్టిస్ లీసా గిల్ స్వస్థలం చండీగఢ్. పంజాబ్ యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొందిన ఆమె, 1990లో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించారు. పంజాబ్-హరియాణా

వివరాలు 2లో..

## ఏపీలో సాకారం కానున్న 'స్పేస్ సిటీ'

రాష్ట్రంలో స్పేస్ సిటీ నిర్మాణం త్వరలోనే సాకారం కానుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దేశంలోనే తొలి ప్రైవేటు 200-టన్ శక్తి గల క్రయోజెనిక్ ఇంజిన్ టెస్ట్ ఫెసిలిటీని ఆస్ట్రోబేస్ సంస్థ రాష్ట్రంలో నిర్మిస్తుండడం ఇందులో భాగమేనని చెప్పారు. నిర్మాణ ఫొటోల్ని ఎక్స్‌లో పంచుకున్నారు. "ఏపీలో స్పేస్ సిట

వివరాలు 2లో..



## చర్చలకు రాం రాం



- అమెరికా దూతలు రాకముందే వెళ్లిపోయిన ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చీ
- పాక్ నేతలతో అర్ధరాత్రి చర్చలు అమెరికా ఉద్దేశాలపై ఆందోళన
- తమ ప్రతినిధుల ఇస్లామాబాద్ పర్యటన రద్దు చేసిన ట్రంప్
- అవసరమైతే వారే పిలుస్తారని వ్యాఖ్య
- అమెరికా స్పందించాకే మళ్లీ చర్చలన్న పాక్

వివరాలు 2లో..




కవిత కొత్త పార్టీ

# టీఆర్ఎస్

'తెలంగాణ రాష్ట్ర సేన'ను ప్రకటించిన కవిత

పార్టీ పేరు, జెండా, ఎజెండా వెల్లడి

మూడు ప్రధాన పార్టీలే లక్ష్యంగా విమర్శలు

సామాజిక తెలంగాణే ధ్యేయం..

ప్రజల కోసం 'టీఆర్ఎస్' పునరాగమనం

**హైదరాబాద్, ఏప్రిల్ 25:** తెలంగాణ రాజకీయ యవనికపై శనివారం ఒక కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నూతన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభిస్తూ 'తెలంగాణ రాష్ట్ర సేన' పార్టీని ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె పార్టీ పేరు, జెండా, ఎజెండాను వెల్లడించారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు (బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ) ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని, అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆమె స్పష్టం చేశారు. సభను ఉద్దేశించి కవిత ప్రసంగిస్తూ.. తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడిన వారంతా నేడు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. "బీఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం,

వివరాలు 2లో..



## సీఎం అవుతా..

గన్‌పార్క్ వద్ద అమరవీరులకు కవిత నివాళి

కొత్త విప్లవానికి నాంది అన్న టీఆర్ఎస్ అధినేత్రి

రాష్ట్రంలో 'కర్కోటకుడి' పాలన

ముఖ్యమంత్రి రేవంత్‌పై కవిత నిప్పులు!



## నన్ను వివాదంలోకి లాగడం సరికాదు

మాజీ ఆర్మీ చీఫ్ నరవణె 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' వివాదంపై స్పందన

అది ముగిసిన అధ్యాయమని వెల్లడి

2లో..

భారత సైన్యానికి నాయకత్వం వహించిన మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవణె, తన అముద్రిత ఆత్మకథ 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై నెలకొన్న రాజకీయ వివాదంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

దేశవ్యాప్తంగా భానుడి


## భగభగలు

పలు రాష్ట్రాలకు 'వడగాల్పుల' హెచ్చరిక

ఏప్రిల్ నుంచి జూన్ వరకు తీవ్ర ప్రభావం

రాత్రిపూట వీస్తున్న వేడి గాలులు

2లో..






హర్మూజ్‌లో అమెరికా

## సైనిక ఆంక్షలు

అణ్వాయుధ కార్యక్రమాలు వీడే వరకు సైనిక ఒత్తిడి తప్పదు

వివరాలు 2లో..

# కవిత కొత్త పార్టీ టీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి.

బీజేపీ చేతగానితనం వల్ల తెలంగాణ సమాజం ఇబ్బందుల్లో ఉంది. సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు. అప్పట్లో పాలిస్తున్న కుటుంబంలో నేను కూడా భాగమే.. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నాను, తెలంగాణ ప్రజలను క్షమించమని కోరుతున్నాను" అని ఆమె వ్యాఖ్యానించారు.

**మారిన కేసీఆర్.. ఆగని ప్రాజెక్టులు**

గతంలో ఉద్యమం చేసిన కేసీఆర్ వేరని, ఇప్పటి కేసీఆర్ మారిపోయారని కవిత విమర్శించారు. "నాడు చేనేత కార్మికుల కోసం భిక్షాటన చేసిన కేసీఆర్, నేడు మారుమూల ప్రాంతాల్లో కష్టం వచ్చినా రాని మనిషిగా మారిపోయారు. కేసీఆర్ ఇప్పుడు మన కేసీఆర్ కాదని, ఆయన ఒక 'మరబొమ్మ' అయ్యారని వ్యాఖ్యానించారు. గుంటనక్కలు, తోడేళ్ల చేతుల్లో ఆయన ఖైదీ అయ్యారు. కేంద్రంతో గొడవ పెట్టుకోవడం వల్లే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కాలేదు" అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ తన సాంకేతికతను కాపాడుకున్నా, 'ఆత్మ'ను కోల్పోయిందని ఎద్దేవా చేశారు.

**సామాజిక న్యాయమే ఎజెండా**

తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థ ఇంకా కొనసాగుతోందని, దానిని అంతం చేసి సామాజిక న్యాయం సాధించడమే తమ పార్టీ లక్ష్యమని కవిత ప్రకటించారు. బీజేపీ పై విమర్శలు గుప్పిస్తూ.. ఆ పార్టీకి తెలంగాణ ఏర్పడటమే ఇష్టం లేదని, ఏపీలో కలిసిన ఐదు గ్రామాలను తిరిగి తెచ్చే దమ్ము బీజేపీ ఎంపీలకు ఉందా అని సవాల్ విసిరారు. ఆ గ్రామాలు రాకపోతే భద్రాచలం రాముడి గుడి మునిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అమ్మలాంటి పాలన**

రాష్ట్రంలోని 3.5 కోట్ల మంది ప్రజలకు అమ్మగా మారి, అమ్మతనంతో కూడిన పాలన అందించాలని తాను ఆశిస్తున్నట్లు కవిత తెలిపారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఉద్యమ సమయంలో ఎలాగైతే కాగడా పట్టి వెలుగునిచ్చారో, ఇప్పుడు కూడా ఈ కొత్త పార్టీ కోసం అదే స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాధికారంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని, అందుకే 'తెలంగాణ రాష్ట్ర సేన' ప్రజల పక్షాన పోరాడుతుందని ఆమె స్పష్టం. చేశారు.

**రాష్ట్రంలో 'కర్కోటకుడి' పాలన**

రాష్ట్రంలో ప్రస్తుతం ఒక కర్కోటకుడి పాలన నడుస్తోందని, సామాన్య ప్రజల కష్టాలు పట్టని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తామే ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతామని కవిత ప్రకటించారు. ఇది ప్రారంభం మాత్రమేనని, 'ఇన్‌ంట్ దేరీజ్ క్రొకడైల్ ఫెస్టివల్' అంటూ కాంగ్రెస్ సర్కార్కు హెచ్చరికలు జారీ చేశారు. గురుకుల పాఠశాలల్లో వరుసగా విద్యార్థులు మరణిస్తున్నా సీఎం స్పందించకపోవడం దారు-ణమని, అందుకే ఆయనను కర్కోటకుడు అనాల్సి వస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం తమ పార్టీయే రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమని, కేవలం రెండేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చేది మనమేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

**ఐదు హామీలతో పాంచజన్యం**

ఈ సభ వేదికగా కవిత 'పాంచజన్యం' పేరుతో ఐదు కీలక హామీలను ప్రజల ముందుకు తెచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూనే, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. ఏ ఆస్పత్రిలోనైనా ఏ రోగానికైనా ఉచిత వైద్యం అందిస్తామని, రైతే రాజు' నినాదాన్ని నిజం చేసేలా వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. యువతకు ఉపాధి కోసం ప్రభుత్వం ద్వారానే రూ. 2 లక్షల నుండి రూ.20 కోట్ల వరకు రుణాలు అందజేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే సింగిల్ నోటిఫికేషన్తో 4 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఉద్యమకారుల కోసం లక్ష 'సూపర్ న్యూమరీ' ఉద్యోగాలను కేటాయిస్తామని వెల్లడిస్తూ సామాజిక న్యాయమే తమ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.

**కచ్చితంగా సీఎంని అవుతా**

తెలంగాణలో కొత్త రాజకీయ విప్లవం మొదలైందని, తాను కచ్చితంగా సీఎం అయ్యి తీరుతానని కవిత ధీమా వ్యక్తం చేశారు. తన నూతన పార్టీ ఆవిర్భావం సందర్భంగా మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఆమె భారీ ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె, రాష్ట్ర భవిష్యత్తు కోసం తాను సాగిస్తున్న ఈ పో రాటాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. తన లక్ష్యం స్పష్టమని, రాబోయే రోజుల్లో ప్రజల మద్దతుతో అత్యున్నత పీఠాన్ని అధిరోహిస్తానని ఆమె స్పష్టం చేశారు. మునీరాబాద్ సభకు వెళ్లేముందు కవిత తన నివాసంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. సర్వమత ప్రార్థనల అనంతరం తన భర్త, ఇతర కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత నేరుగా అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్పార్క్కు చేరుకున్న కవిత, అక్కడ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాల సాధన కోసమే కొత్త పార్టీని స్థాపిస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా ప్రకటించారు.

**మునీరాబాద్కు జన ప్రభంజనం**

గన్పార్క్ వద్ద నివాళులర్పించిన అనంతరం వేలాది మంది కార్యకర్తలతో కలిసి ఆమె మునీరాబాద్కు ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీ పొడవునా కార్యకర్తలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా తనకున్న బలమైన కేడర్ అంతా ఈ ర్యాలీలో పాల్గొని సందడి చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో ఈ పరిణామం కొత్త చర్చకు దారితీస్తుందని, ప్రజల పక్షాన నిలబడే ఏకైక శక్తిగా తమ పార్టీ ఎదగబోతోందని కవిత ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# చర్చలకు రాం రాం

ఇస్లామాబాద్: పశ్చిమాసియాలో శాంతి చర్చలు మళ్లీ మొదటికొచ్చాయి. అమెరికా, ఇరాన్‌ల మధ్య చర్చలపై మళ్లీ అనిశ్చితి నెలకొంది. పాకిస్థాన్‌కు ముందే వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ.. అమెరికా ప్రతినిధులు రాకముందే బయల్దేరి వెళ్లిపోవటం... వెంటనే తమ ప్రతినిధులను ఇస్లామాబాద్‌కు పంపడం లేదంటూ... అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శనివారం రాత్రి ప్రకటించటంతో చర్చలు సందిగ్ధంలో పడ్డాయి. శుక్రవారం పాకిస్థాన్ వచ్చిన అబ్బాస్ అరాగ్చీ.. పాక్ నేతలు, మంత్రులతో సమావేశమై అమెరికా ప్రతిపాదనలమీద వివరణాత్మకంగా స్పందించారు. ఆ తర్వాత ఒమన్ వెళ్లిపోయారు. ఆయన కొన్ని అభ్యంతరాలనూ వ్యక్తం చేశారు. ఈ వివరాలను అమెరికా ప్రతినిధులతో పంచుకున్నాక వారి స్పందనను బట్టి ప్రత్యక్ష చర్చలు జరుగుతాయని పాకిస్థాన్ వెల్లడించింది. ఆ తర్వాత సాయంత్రానికి ట్రంప్ బాంబు పేల్చారు. తమ ప్రతినిధులను పంపడం లేదని, 18 గంటల ప్రయాణం దండగని, వారికి (ఇరాన్‌కు) అవసరమైతే వారే పిలుస్తారని వ్యాఖ్యానించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ.. పాకిస్థాన్ అత్యున్నత నేతలు, సైనిక అధికారులతో భేటీ అయ్యారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, అమెరికాతో శాంతి చర్చలపై మాట్లాడారు. పాక్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ ఆసిం మునీర్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో అరాగ్చీ సమావేశమయ్యారు. ఇందులో ఇరాన్ విదేశాంగశాఖ ఉప మంత్రి కాజెం ఘరీబాబదీ, అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బాఘే, పాక్‌లో ఇరాన్ రాయబారి పాల్గొన్నారు. 'అమెరికా చేసిన కొన్ని అంశాలపై ఇరాన్‌కున్న ఆందోళనలను అరాగ్చీ వివరించినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై అమెరికా సానుకూలంగా స్పందిస్తే రెండో విడత ప్రత్యక్ష చర్చలు ఇస్లామాబాద్‌లో ప్రారంభమవుతాయి' అని ఓ అధికారి వెల్లడించారు.'పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరతకు కృషి చేస్తున్నాం. పాక్ తన ప్రయత్నాలను కొనసాగిస్తుంది' అని ఉప ప్రధాని ఇషాక్ దార్ తెలిపారు. పాక్ నేతలు, అధికారులతో చర్చల అనంతరం ఒమన్‌కు అరాగ్చీ వెళ్లిపోయారు. అక్కడి నుంచి ఆయన రష్యా పర్యటనకు వెళ్లనున్నారు.

కాల్పుల విరమణ కొనసాగుతుండటంతో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఇమామ్ ఖొమేనీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.

లెబనాన్‌లోని కునిన్ పట్టణంపై ఇజ్రాయెల్ శనివారం 3 వరుస వైమానిక దాడులు చేసింది. కాల్పుల విరమణ కొనసాగుతున్నా దాడులు చేయడం గమనార్హం.

**నాటి దుర్గతే పునరావృతమవుతుంది : ఇరాన్ హెచ్చరిక**

టెహ్రాన్: పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే 'ఆపరేషన్ ఈగిల్ క్లా' పేరుతో తమపై సైనిక చర్యకు పూనుకున్న అమెరికాకు 1979 ఏప్రిల్ నెలలో జరిగిన పరాభవం పునరావృతమవుతుందని ఇరాన్ హెచ్చరించింది. 'ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే ఇస్ఫహాన్, తబాస్‌లలో ఘటనలు మళ్లీ జరుగుతాయి' అని ఇరాన్ న్యాయ వ్యవస్థ అధినేత గులాం హుసేన్ మొహ్సిన్ ఎజెయి స్పష్టం చేశారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అస్వస్థత

-మొదటిపేజీ తరువాయి

ఉందని తెలిపారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్‌తో గవర్నర్ శనివారం ప్రమాణ స్వీకారం చేయించాల్సి ఉంది. అంతకంటే ముందు సీఎం చంద్రబాబు గవర్నర్‌ను కలవడానికి లోక్‌భవన్‌కు వచ్చేలా షెడ్యూలు ఖరారైంది. ఈ ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నందున.. వెంటనే శస్త్రచికిత్స కాకుండా ప్రత్యామ్నాయం చూడాలని వైద్యులకు గవర్నర్ తెలిపారు. దీంతో ఆయనకు ఫ్లూయిడ్స్ ఎక్కించిన వైద్యులు, నొప్పి తగ్గేందుకు ఔషధాలిచ్చారు. కాసేపటికి ఆరోగ్యం కుదుటపడ్డాక గవర్నర్ తిరిగి లోక్‌భవన్‌కు చేరుకున్నారు. అంతకుముందు శుక్రవారం రాత్రి ఆయన బెంగళూరు నుంచి విజయవాడకు బయల్దేరారు. అక్కడ విమానం ఆలస్యమవడంతో తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో లోక్‌భవన్‌కు చేరుకున్నారు. తర్వాత 4 గంటల సమయంలో కడుపునొప్పి రావడంతో ఇబ్బంది పడ్డారు.

**గవర్నర్‌తో సీఎం చంద్రబాబు భేటీ**

ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయ్యారు. అంతకుముందే గవర్నర్ అస్వస్థత కారణంగా ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని వచ్చిన నేపథ్యంలో.. ఆయన్ను సీఎం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

'గవర్నర్ అబ్దుల్ నజీర్ త్వరగా కోలుకోవాలి. కొత్త ఉత్సాహంతో ఆయన రాజ్యాంగ విధులను నిర్వర్తించాలని ఆకాంక్షిస్తున్నా' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

గవర్నర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మాజీ సీఎం జగన్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

# సంపద సృష్టికి సంస్కరణలే పునాది

-మొదటిపేజీ తరువాయి

హరిత, నీలి, పర్యావరణహితంగా, హైదరాబాద్ ప్లస్ నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం' అని వివరిం చారు. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా నిర్వహణ విధానాన్ని వచ్చే నెలలో అమలు చేయనున్నట్లు చంద్రబాబు చెప్పారు. 'డబ్బు ఉంటే పరిశ్రమలు, ప్రాజెక్టులు పెట్టవచ్చు. జనాభాను సాధించలేం. అభివృద్ధితోపాటు సంక్షేమం కూడా కీలకం. సమాజంలో ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలి. పదిమంది ధనవంతులు మార్గదర్శులుగా మారి.. అట్టడుగున ఉన్న 20% మంది పేదలను ఆదుకునేలా పీ4 కార్యక్రమానికి రూపకల్పన చేశాం' అని పేర్కొన్నారు.

**తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ప్రయోజనాలు**

'గతంలో విద్యుత్తు సంస్కరణల్ని అమలు చేసి మిగులు విద్యుత్తు సాధించాం. వినియోగదారులకు మేలు కలిగేలా నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేశాం. సౌర, పునరుత్పాదక విద్యుత్‌కు ప్రోత్సాహం కల్పించాం. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ, బ్యాటరీ, పంప్డ్ స్టోరేజి, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో విద్యుత్తు ఉత్పత్తి కావాలి. తక్కువ వ్యయంతో విద్యుత్తు ఉత్పత్తి చేస్తేనే ప్రయోజనాలు ఉంటాయి' అని చంద్రబాబు వివరించారు. 'గతంలో 500 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని ప్రధాని లక్ష్యంగా నిర్ణయించగా.. ఏపీలో 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టాం. ఇప్పటికే 90 గిగావాట్ల ఉత్పత్తి దిశగా ముందడుగు వేశాం. సౌర విద్యుత్తు ప్యానళ్లకు గతంలో చైనాపై ఆధారపడే వాళ్లం. ఇప్పుడు దేశీయంగా ఉత్పత్తి చేస్తున్నాం. గ్రీన్ అమ్మోనియా ద్వారా ఇంధన లక్ష్యాలు చేరుకుంటాం. డేటాసెంటర్లకు పెద్దఎత్తున విద్యుత్తు అవసరం' అని తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కు ఈ నెల 28న శంకుస్థాపన చేయనున్నట్లు చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పారు.

ముంబయిలో ఎకనమిక్ టైమ్స్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో ఎకనమిక్ టైమ్స్ (పాలిటిక్స్) ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ప్రణబ్ ధాల్ సమంత ముఖాముఖి

**ఆ పార్టీల వైఖరితో అవకాశాలు కోల్పోతున్న మహిళలు**

'ఇండియా' పార్టీల వైఖరితో మహిళలు అవకాశాలు కోల్పోతున్నారని, మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో అర్థం కావట్లేదని చంద్రబాబు పేర్కొన్నారు. 'మహిళా రిజర్వేషన్ విషయంలో కేంద్రం సరైన నిర్ణయం తీసుకుంది. వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు బిల్లు తెచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50% మేర పెరిగేవి. దేశంలోని మహిళలంతా గట్టిగా తలచుకుంటే ఈ బిల్లు ఎలాగైనా అమలవుతుంది' అని చెప్పారు.

**మోదీ నేతృత్వంలో అగ్రస్థాయి దేశంగా భారత్**

'ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థాయి దేశంగా మారుతోంది. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయి. ఆర్థిక వ్యవస్థ ర మెరుగుపడింది. ఇది పెట్టుబడులకు అనుకూల సమయం. ప్రధాని మోదీ భారత్‌కు అత్యుత్తమ పెర్ఫార్మర్, రిఫార్మర్, విన్నర్. మోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడు. నిబంధనల్ని సరళీకృతం చేస్తూ పెట్టుబడుల్ని ప్రోత్సహిస్తున్నారు' అని చంద్రబాబు ప్రశంసించారు. 'ఏపీ అగ్రస్థానంలో ఉండాలనేదే మా ఆకాంక్ష. 1990 సంవత్సరంలో వచ్చిన ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నాం. ఇప్పుడు క్వాంటమ్, ఏఐ లాంటి ఆధునిక సాంకేతికతలు అందుబాటులోకి వచ్చాయి. వాటిని అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలి' అని పేర్కొన్నారు.

## నన్ను వివాదంలోకి లాగడం సరికాదు

న్యూఢిల్లీ: భారత సైన్యానికి నాయకత్వం వహించిన మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవణె, తన అముద్రిత ఆత్మకథ 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై నెలకొన్న రాజకీయ వివాదంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రచురణకు నోచుకోని పుస్తకంలోని అంశాలను వెలుగులోకి తెచ్చి, తనను అనవసరంగా వివాదాల్లోకి లాగారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా ఆయన రాసిన మరో పుస్తకం 'ది క్యూరియస్ అండ్ ది క్లాసిఫైడ్: అన్ ఎర్తింగ్ మిలిటరీ మిత్స్ అండ్ మిస్టరీస్' విడుదలైన సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈఅంశాలపై స్పందించారు. చైనా సరిహద్దుల్లో జరిగిన ఘర్షణలు, అగ్నిపథ్ పథకం వంటి కీలక అంశాలపై నరవణె తన ఆత్మకథలో రాశారని ప్రచారం జరిగింది. అయితే, రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి ఈ పుస్తక ప్రచురణకు ఇంకా అనుమతి లభించలేదు. ఈ క్రమంలో,ప్రచురితం కాని పుస్తకంలోని కొన్ని భాగాలను లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రస్తావించడం రాజకీయ దుమారానికి దారితీసింది. దీనిపై నరవణె స్పందిస్తూ.. "అసలు బయటకే రాని పుస్తకాన్ని కోట్ చేసి చర్చలు జరపడం ఏమాత్రం సమంజసం కాదు. నన్ను ఈ వివాదంలోకి లాగడం సరైన పద్ధతి కాదు" అని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

అది ముగిసిన అధ్యాయం

గత కొద్ది రోజులుగా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఈ వివాదం ఇప్పుడు ముగిసిందని నరవణె స్పష్టం చేశారు. దీనిపై మరింత చర్చ అవసరం లేదని, ప్రస్తుతం తాను కొత్త పుస్తకాలపై దృష్టి సారించానని తెలిపారు. రక్షణ శాఖ నుంచి అనుమతి వచ్చిన తర్వాతే 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పాఠకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని సమాచారం. రాజకీయాలకు అతీతంగా దేశ రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషించిన మాజీ ఆర్మీ చీఫ్, తన పుస్తకం చుట్టూ జరుగుతున్న రాజకీయ విమర్శలను తోసిపుచ్చడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## హర్మూజ్లో అమెరికా సైనిక ఆంక్షలు..

వాషింగ్టన్: మధ్యప్రాచ్యంలో నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు యుద్ధ మేఘాలను మరింత చట్టం చేస్తున్నాయి. ప్రపంచ చమురు వాణిజ్యానికి వెన్నెముక వంటి హర్మూజ్ జలసంధిపై అమెరికా తన పట్టును మరింత బిగించింది. ఇరాన్ నౌకల రాకపోకలను అడ్డుకుంటూ అగ్రరాజ్యం విధిస్తున్న ఈ దిగ్బంధనాన్ని రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఒక 'ఉక్కు కవచం'తో పోల్చారు. ఈ వ్యూహాత్మక మార్గంలో అమెరికా పట్టు మరికొంత కాలం కొనసాగుతుందని ఆయన అధికారికంగా ప్రకటించారు.ఇరాన్ తన అణ్వాయుధ తయారీ కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేసే వరకు ఈ ఆర్థిక మరియు సైనిక ఒత్తిడి కొనసాగుతుందని హెగ్సెత్ హెచ్చరించారు. "ఇది కేవలంఇరాన్ తన అణ్వాయుధ తయారీ కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేసే వరకు ఈ ఆర్థిక మరియు సైనిక ఒత్తిడి కొనసాగుతుందని హెగ్సెత్ హెచ్చరించారు. "ఇది కేవలం

## దేశవ్యాప్తంగా భానుడి భగభగలు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ఉత్తర, దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతుండటంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హీట్‌వేవ్ హెచ్చరికలు జారీ చేసింది. రాజస్థాన్లోనిశ్రీగంగానగర్ లో అత్యధికంగా 44.5 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో వేడితో పాటు తేమ శాతం పెరగడంతో ఉక్కపోత తీవ్రంగా ఉంది. ఉత్తర భారతంలో పగటిపూటే కాకుండా రాత్రి వేళల్లో కూడా వేడి గాలులు వీస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు తూర్పు, మధ్య మరియు వాయువ్య భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం వాయువ్య, మధ్య భారతంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 44 డిగ్రీల మధ్య రికార్డవుతున్నాయి. అనేక చోట్ల సాధారణం కంటే 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగడం పట్ల నిపుణులు అప్రమత్తం చేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుంది.

తీవ్రమవుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని వాతావరణ శాఖ సూచించింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించింది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు మరియు అనారోగ్య సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. సరిపడా నీళ్లు తాగాలని, తేలికపాటి నూలు వస్త్రాలు ధరించాలని, శ్రమతో కూడిన పనులను ఎండలో చేయవద్దని సూచించింది. ఐఎండీ అంచనాల ప్రకారం, వాయువ్య భారతదేశంలో ఏప్రిల్ 27 వరకు ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదు. ఆ తర్వాత క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. ఇతర ప్రాంతాల్లో మాత్రం మొదట ఉ ష్ణోగ్రతలు పెరిగి, ఆపై స్వల్పంగా తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. తీర ప్రాంత రాష్ట్రాల్లో ఉక్కపోత కారణంగా ప్రజలు మరింత అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉందని అధికారులు వివరించారు.

## ఏపీలో సాకారం కానున్న 'స్పేస్ సిటీ'

-మొదటిపేజీ తరువాయి

ీ నిర్మిస్తామని మేం అన్నప్పుడు చాలా మంది సందేహించారు. కానీ ఆ దార్శనికత నేడు నిజరూపం దాల్చుతోంది. ఆశయం నుంచి ఆచరణ వరకూ అత్యాధునిక ఆవిష్కరణల భవిష్యత్తు ఏపీలో ఉంది" అని లోకేశ్ పేర్కొన్నారు.

## ఏపీ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం...

-మొదటిపేజీ తరువాయి

హైకోర్టులో సివిల్, క్రిమినల్, రాజ్యాంగపరమైన కేసుల్లో విస్తృతమైన అనుభవం గడించారు. 2014 మార్చిలో పంజాబ్-హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులై, ఇప్పుడు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ లీసా గిల్ నాయకత్వంలో ఏపీ న్యాయవ్యవస్థకు కొత్త దిశానిర్దేశం లభిస్తుందని న్యాయవర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## మొక్కజొన్నపై కేంద్రంతో చర్చిస్తున్నాం..

-మొదటిపేజీ తరువాయి

2025-26 సంవత్సరంలో రూ.300 కోట్లు కేటాయించగా.. రూ.588 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. వైకాపా నేతలు వాస్తవాల్ని వక్రీకరిస్తూ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# నాదెండ్ల మనోహర్ ని పరామర్శించిన సుందరపు





**హైదరాబాదు, ఏప్రిల్ 25:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు ఇటీవల మరణించిన సంగతి విధితమే. శనివారం హైదరాబాదు లోని ఆయన కుమారుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ ని యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు వెంకట సతీష్ కుమార్ పరామర్శించి, భాస్కర్ రావు మృతికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల జనసేన పార్టీ ఇంచార్జ్ రాయపురెడ్డి కృష్ణ, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీ వేణి, జగన్నాధపురం మాజీ సర్పంచ్ రెడ్ల ప్రకాష్, జనసేన పార్టీ వీర మహిళలు కర్రి ఝాన్సీ, సుందరపు ధనలక్ష్మి పాల్గొన్నారు.

# విధి నిర్వహణకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి








**ఘటన పై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దిగ్భ్రాంతి.**

**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 25:** అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పనిచేస్తూ, పరవాడ పి.ఎస్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కె.పి.ఆర్.వి.ఎన్.ప్రసాద్ (హెచ్.సి 3585) శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు. ఈ ఘటన పై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రతి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది వారాంతపు రిపోర్టులు ఇచ్చేందుకు ప్రసాద్ సుజాతనగర్ నుండి అనకాపల్లి కి తన బైక్ పై బయలుదేరారు. సబ్బవరం మండలం ఇరువాడ వద్ద (ఆనందపురం - తుని ఎన్ హెచ్ 16) జాతీయ రహదారి పై ప్రయాణిస్తుండగా, వెనుక నుండి వచ్చిన ఒక కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 2000 బ్యాచ్ కు చెందిన ప్రసాద్ విశాఖపట్నం సిటీలో కానిస్టేబుల్‌గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. తన సుదీర్ఘ సర్వీసులో 2 వ టౌన్, 4 వ టౌన్ శాంతిభద్రతల విభాగం, హార్బర్, స్టీల్ ప్లాంట్, పెందుర్తి ట్రాఫిక్ విభాగాల్లో, ఎం.వి.పి.కాలనీ క్రైమ్, విశాఖపట్నం సిటీ స్పెషల్ బ్రాంచ్ లో సమర్ధవంతంగా పనిచేశారు. 2022 జిల్లాల విభజన అనంతరం అనకాపల్లి జిల్లాకు కేటాయించబడిన ఆయన, పరవాడ పీ.ఎస్ పరిధిలో అత్యుత్తమ సేవలు అందించారు. క్షేత్రస్థాయిలో ముందస్తు సమాచారాన్ని సేకరించడంలో, విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవ జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణం.

ఇటీవల ప్రసాద్ కుమారుడు చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా నగదు పురస్కారం, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆ ఆనందం మరువకముందే ఈ విషాదం చోటు చేసుకోవడం పట్ల తోటి ఉద్యోగులు, మిత్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఒక మంచి వ్యక్తిని, నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి పోలీస్ శాఖ అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు భరోసా ఇచ్చారు.

# సి ఐ టి యూ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

- **మాకవరపాలెం లో అరెస్టు చేసిన సిఐటియు నాయకులను వెంటనే విడుదల చేయాలి**
- **జిల్లా సీపీఎం కార్యదర్శి అప్పలరాజు డిమాండ్**

**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 25:** అనకాపల్లి జిల్లా, మాకవరపాలెం లో పయనీర్ ( రస్ ఆల్ ఖైమా,ఆన్ రాక్ అల్యూమినియం కంపెనీ) లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ఆందోళన చేపడుతున్న సీఐటీయూ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం అని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకర్ల సమావేశంలో మాటాడుతూ గత నాలుగు రోజులుగా వేతనాలు పెంచాలని, పని గంటలు తగ్గించాలని ఎనిమిది గంటల అనంతరం చేసే పనికి అదనపు వేతనాలు ఇవ్వాలని,పని భద్రత, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని, రెండు సంవత్సరాలు దాటిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, బస్సు, బోనస్, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆందోళన చేస్తున్నారన్నారు.

ఈ ఆందోళన కూడా అనేక సందర్భాల్లో కంపెనీ యాజమాన్యం కు కార్మికుల తమ సమస్యలు తెలియజేసినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలు చాలీచాలని వేతనాలతో కడుపు మండి ఆందోళన చేస్తున్నారని దీని పై కంపెనీ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా కార్మికుల న్యాయమైన పోరాటానికి అండగా నిలిచిన సిఐటియు రాష్ట్ర నాయకులు జీ.కోటేశ్వరరావు, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకరరావు, కార్యదర్శి అడిగర్ల రాజు, కార్మికుల ను పోలీసు లు అరెస్టు చేయడం దారుణం అన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఆందోళన చేసుకోవడానికి అవకాశం లేకుండా చేయడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందన్నారు. వెంటనే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని , కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ,ఎం.రాజేష్ లు డిమాండ్ చేశారు.

# జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభించిన వైస్ ఎంపీపీ



**నక్కపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 25:** మండలంలో చినదొడ్డిగల్లు కొత్తూరులో జల్ జీవన్ మిషన్ ఇంటి ఇంటికి కొళాయి పనులను శనివారం వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు ప్రారంభించారు. చినదొడ్డిగల్లు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి చలపతిరావు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ సమక్షంలో వెలగా ఈశ్వరరావు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నామన్నారు. గత రెండేళ్ల క్రితమే పనులు ప్రారంభం కావలసి ఉన్న కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడం వల్ల ఆలస్యమైందన్నారు. ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమం లో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు తూము అప్పారావు, చినదొడ్డిగల్లు ప్రేత్యేక అధికారి చలపతిరావుని సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, జనసేన మండల అధ్యక్షులు వెలగా సుధాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మహాసమ్మేళన సమితి కాశిబుగ్గ వారి ఆధ్వర్యంలో




**వరంగల్ సిటీ బ్యూరో పెన్ సత్తా, ఏప్రిల్ 25** ఓరుగల్లు నగరంలో ఓరుగల్లు హిందూ మహాసమ్మేళన సమితి, కాశిబుగ్గ వారు నిర్వహించిన "హిందూ మహాసమ్మేళనం" కార్యక్రమం 25-04-2026 శనివారం సాయంత్రం హనుమాన్ దేవాలయం ప్రాంగణం, ఓసిటి బస్తిలో ఘనంగా విజయవంతమైంది. ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాల ప్రదర్శనలతో పాటు జరిగిన సభలో ముఖ్య అతిథిగా శ్రీ సిద్ధయోగి చైతన్యానంద మహారాజ్ ప్రధాన వక్తగా శ్రీ అప్పల ప్రసాద్ , విశిష్ట అతిథిగా శ్రీమతి జిల్లా వాణి దేవి పాల్గొని హిందూ ఐక్యత, ధర్మ పరిరక్షణపై ప్రసంగించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై "జై శ్రీరామ్" నినాదాలతో మార్మోగిన సభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ బొబ్బాల. శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ రిషి రవికుమార్. సహాయ కార్యదర్శి. శ్రీ అల్లే రాజేందర్. కోశాధికారి. శ్రీ రంగు శివకుమార్ ఉపాధ్యక్షులు. శ్రీ గంప అశోక్. బొంపెల్లి కిషన్. కార్యదర్శులు. శ్రీ పెండం సాంబయ్య. మహిళా కమిటీ. శ్రీమతి అచ్చా సునీత. శ్రీమతి లంకలపల్లి శ్రీలత. శ్రీమతి కట్ల రాధిక. వర్గ సభ్యులు.

కార్యవర్గ సభ్యులు. తవటం తిరుమలేష్. బండారి రాహుల్. గౌడ శివకుమార్. కందగట్ల బాలకృష్ణ

# ఇబ్రహీంపట్నాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి..



**రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం,పెన్ సత్తా, ఏప్రిల్ 25**ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి జోరు కొనసాగుతోంది. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రూ.2 కోట్ల 15 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నెర్రపల్లి, దండుమైలారం, ముక్కునూర్, పోల్కంపల్లి గ్రామాల్లో చేపట్టనున్న ఈ పనుల్లో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సదుపాయాల విస్తరణ, విద్యా, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి ప్రధానంగా ఉండనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉందని, ఈ నిధులతో చేపట్టే పనులు మండల రూపురేఖలను మార్చనున్నాయని అన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తూ ఇబ్రహీంపట్నాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారి ప్రాణాలను కాపాడిన పోలీసులు




**యాదగిరి కామారెడ్డి పెన్ సత్తా, ఏప్రిల్ 25:**పిట్లం మండల కేంద్రంలోని రిచ్ మైండ్ పాఠశాల సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద ఇద్దరు చిన్నారులు ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు ఒక చిన్నారి గొంతుకు వైరు బిగుసుకుపోయింది. దీంతో అబ్బాయి మెడకు వైరు గట్టిగా బిగిసి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడింది.

ఈ ఘటనను గమనించిన స్థానిక పోలీసులు వెంటనే స్పందించి చిన్నారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శుభాంగి ప్రాథమిక చికిత్స అందించి, గొంతుకు బిగుసుకున్న వైర్లను తొలగించి చిన్నారిని కాపాడారు.

ఈ ఘటనలో ఏఎస్ఐ రాచప్ప, కానిస్టేబుళ్లు శైలేష్, యశ్వంత్, ప్రియాంక, హెడ్ నర్స్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద సమయంలో వేగంగా స్పందించి చిన్నారి ప్రాణాలను కాపాడిన పోలీసులను స్థానికులు అభినందించారు.

## పొన్నారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



**పెన్ సత్తా, ఏప్రిల్ 25** ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని పొన్నారి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమన్న గారు, ఇచ్చోడ ఆత్మ చైర్మన్ కౌడల నారాయణ గారితో కలిసి కీర్తి గంగమ్మ ప్రభాకర్ గారి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు
ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గృహం లేని కుటుంబాలకు సొంత ఇల్లు కలగడం ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి దిశగా ఇలాంటి కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఉప సర్పంచ్ రామ్ రెడ్డి,నాయకులు గంగన్న ,కౌడల సంతోష్, లింగారెడ్డి ,రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, విలాస్,అశోక్,ధనుంజయ్, సాగర్,రామన్న యాదవ్ , ఉన్నారు

## ఆర్య వైశ్య సంఘం నాయకులతో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



**పెన్ సత్తా, ఏప్రిల్ 25** ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 25 కోట్లు కేటాయించి అభివృద్ధికి కొత్త దారులు తీసుకొంచింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు – ఆడే గజేందర్
నేడు బోథ్ నియోజకవర్గంలో తాంసి మండల కేంద్రంలోని రామేశ్వర ఆలయంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి స్వాగతం పలుకుతూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వాసవి మాత జయంతిని అధికారికంగా జరుపుకోవాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు ఆర్య వైశ్య సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు
ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 25 కోట్ల నిధులు కేటాయించడం, ఐదు మున్సిపల్ చైర్మన్ పదవులు మరియు ఒక కార్పొరేషన్ చైర్మన్ నియామకం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఆర్యవైశ్యులను ఈ విధంగా గుర్తించలేదని, సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవడం ద్వారా ఆర్యవైశ్యుల గౌరవాన్ని పెంచారని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధికి కొత్త దారులు తీసుకొచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## సోమదేవరపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెన్ సత్తా, ఏప్రిల్ 25** స్థానిక సోమదేవరపల్లి గ్రామంలో కీర్తి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీసీ సంపతయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ సంపతయ్య మాట్లాడుతూ రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకుని తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధర దొడ్డు రకం 2369,సన్న రకం 2389 రూపాయలకు విక్రయించి లాభపడాలని,సన్న రకానికి 500 రూపాయలు బోనస్ గా ఇస్తున్నారని ప్రైవేట్ దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు గన్ని బ్యాగులు, మంచినీటి సౌకర్యం, ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ మిషన్లు మాయిచ్చర్ మీటర్లు వంటి సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఏ రాజు,వివో అధ్యక్షురాలు మౌనిక,ట్యాబ్ ఆపరేటర్ పోలు భాగ్యలక్ష్మి,సభ్యులు ఉమా,ఏశబోయిన మమత,గుర్రపు వసంత,గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం.



**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెన్ సత్తా, ఏప్రిల్ 25**స్థానిక ధర్మసాగర్ అభ్యుదయ రైతు గ్రామ సమైక్య సంఘం ప్రతినిధి కే లావణ్య ఆధ్వర్యంలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, ఎంపీడీవో అనిల్ కుమార్ హాజరైనారు. స్థానిక రైతులనుద్దేశించి ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ, మహిళా సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ప్రారంభోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషకరం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన సన్నరకం వరి ధాన్యానికి ప్రోత్సాహంగా 500 రూపాయలు బోనస్ ప్రకటించడం అయినది. వరి ధాన్యమునకు కనీస మద్దతు ధరను పొందాలంటే రైతులు నాణ్యత ప్రమాణాలను తప్పనిసరి పాటించాలి, దాన్యంలో మట్టి పెల్లలు, రాళ్లు, చెత్త, చెదారం రానివ్వకుండా చూసుకోవాలి, పూర్తిగా మంచిగా లేని దాన్యమును తేకూడదు, ధాన్యము చెడిపోయిన, రంగు మారిన, పురుగులుతిన్న ధాన్యము మార్కెట్కు రానివ్వకూడదు, కొనుగోలు కేంద్రంలో లభించు సేవలను రైతులు ఉపయోగించుకోవాలని, కొనుగోలు కేంద్రంలో రైతులకు త్రాగునీరు, రైతులకు నీడ, విద్యుత్ సౌకర్యము, మహిళలకు తాత్కాలిక మరుగుదొడ్లు, ఉపయోగించుకోవాలని, స్థానికంగా కొనుగోలు కేంద్రాల్లో వచ్చే సమస్యల్ పరిష్కరించుటకు సహకరించాలి, కమిటీ సేవలను వినియోగించుకోవాలి అన్నారు. తదనంతరం ధర్మసాగర్ సర్పంచ్ కాంట రిబ్బను కట్ చేసి ధాన్యమును కొనుగోలును ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏనుమాముల మార్కెట్ మెంబర్ బొడ్డు ప్రదీప్ కుమార్, ధర్మసాగర్ ఉపసర్పంచ్ కొంతశీ కొమరమ్మ, ధర్మసాగర్ మాజీ ఉపసర్పంచ్ బొడ్డు అరుణ, కోఆపరేటివ్ మెంబర్ బొడ్డు లెనిన్ ,ధర్మసాగర్ వార్డ్ మెంబర్లు, అభ్యుదయ సంఘం మహిళ సభ్యులు, హమాలి సంఘం ప్రతినిధి జి రాజు, రైతులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి పల్లి కాలువ పనులు జాప్యం జరుగుతున్నది.

- **స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని కాలువ పనులు వేగవంతం అయ్యేటట్లు చూడాలని రైతుల ఆవేదన.**
- **బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.**



**వలిగొండ మండలం పెన్ సత్తా, ఏప్రిల్ 25**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న ధర్మారెడ్డి పల్లి కాల్వ పనులు, కాంట్రాక్ట్ గత సంవత్సరము జూలై నెలలో మొదలుపెట్టి 9 నెలలు గడుస్తుంది ఇంతవరకు కాలువ తలుపులు మరియు కల్వర్ట్ లు సైడ్ గోడలు పూర్తి కాలేదు అని ఇలాగే జాప్యం జరిగితే ధర్మారెడ్డి పల్లి మరియు సంగెం, వర్కట్ పల్లి, గో?కారం రైతులకు నష్టపోతారని ఇప్పటికే ఒక పంట్ట నష్టపోయారని చిన్న, సన్న కారు రైతులు ఉన్నారని ఈరైతులు పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు ఎప్పటికైనా త్వరగా పూర్తి చేసి వచ్చే వానకాలము పంటకు నీళ్లు అందిచలని డిమాండ్ చేసారు ఒక వేల నీళ్లు అందిచకపోతే ధర్మారెడ్డి పల్లి, సంగెం, వర్కట్ పల్లి, గోకారం, రైతులందరు కలిసి పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫిసు ముట్టడిస్తామని పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించినారు.

## యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న బోథ్ ఎమ్మెల్యే డా. అనిల్ జాదవ్





**అదిలాబాద్ జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 25**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు డాక్టరేర్ అందజేత
ప్రజలకు చేసిన సేవ ఊహించని రీతిలో నిలబెట్టిన వైనం
ఆయన సేవే ఆయనను గుర్తించింది
ఆయన కష్టమే ఆయనను నిలబెట్టింది
గిరిజన ఎమ్మెల్యేగా, గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న సేవలు, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న సందర్భాలు, ఎల్లప్పుడూ ప్రజల కోసం, ఎండనక, వాననక, నమ్ముకున్న ప్రజల కోసం దేన్ని లెక్క చేయకుండా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేసిన సేవలను గుర్తించిన, లియునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ లీడర్షిప్ డాక్టరేట్ ను అందజేసింది.
ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన అవార్డు ప్రదర్శన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే డా. అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ఎల్లప్పుడూ ప్రజా సేవలో కొనసాగుతూ వారి అభివృద్ధికి కృషి చేయడం ఆనందంగా ఉండేదని, ప్రజల్లో కలిసిపోయి ఉండటం ముందు నుంచి అలవాటాని ఆ సేవలే ఈరోజు గుర్తించి డాక్టరేట్ తీసుకునే వరకు తీసుకొచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకుకృతజ్ఞతలు తెలియచేసినజగన్నాధపురం, నరసింహపురం గ్రామ ప్రజలు.



**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 25**జగన్నాధపురం గ్రామంలోని బీసీ కాలనీ,వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి నర్సిపురం రైల్వే అండర్ బ్రిడ్జి వరకు సుమారు రూ. 2 కోట్లు 50 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎస్టిమేషన్ సిద్ధం చేస్తున్నారు. ఇది గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగు.రైతులు తమ పొలాలకు వెళ్లడానికి, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడానికి పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో రైతుల సౌకర్యార్థం నిర్మించ తలపెట్టిన నూతన రోడ్డు పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు వర్షాకాలంలో బురదమయంగా మారుతున్న దారి వల్ల , ట్రాక్టర్లు వెళ్లడం కష్టతరమవుతోందని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు ఈ దారి పొడవునా పర్యటించి, రోడ్డు వెడల్పు మరియు కల్వర్టులు ఎక్కడ అవసరమో మ్యాపింగ్ చేశారు. ప్రత్యేక నిధులతో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. పరిశీలన అనంతరం అధికారులు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పొలాలకు వెళ్లే దారిని త్వరగా పూర్తి చేసి, రైతులకు రవాణా ఇబ్బందులు లేకుండా చేస్తాం. ఈ పరిశీలన నివేదికను ఉన్నతాధికారులకు పంపి, వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూస్తాం అనితెలిపారు. కార్యక్రమంలోఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నక శ్రీనివాసరావు, రైతులు తోటకూరి అప్పారావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న రమేష్, నరసింహపురం గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్,వార్డ్ సభ్యులు తోటకూర హరీష్, గమిడి శ్రీను,రైతులు బండి సైదేశ్వరావు,బండారుపల్లి మురళి, తోటకూరి సైదేశ్వరావు ,తన్నీరు పుల్లారావు, దొడ్డ అచ్చయ్య, మాజీ వార్డ్ సభ్యులు లంజపల్లి శ్రీను,. కర్రీ వెంకటేశ్వర్లు, అలవాల వెంకటేశ్వర్లు, అలవాల నాగేశ్వరరావు,గమిడి ప్రసాద్, గ్రామ పెద్దలు మరియు రైతులు, తదితరులు. పాల్గొన్నారు.

## బోరజ్ మండలం గుడ గ్రామంలో ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అదిలాబాద్ డిసిసి అధ్యక్షులు గౌ. శ్రీ. డా. నరేష్ జాదవ్ గారు.



**పెన్ సత్తా, ఏప్రిల్ 25** ఆయనతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్అల్లూరి సంజీవ రెడ్డి గారు. మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత గారు. డిసిసి ఉపాధ్యక్షులు దీపక్ రావు గారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శాంతన్ రావు గారు. బోరాజ్ మండలం కాంగ్రెస్ నాయకులు మామిడి మల్లారెడ్డి గారు. అల్లూరి భూమా రెడ్డి గారు.
ప్రకాష్ రెడ్డి,రాజన్న,ఆడేల్లు, అశోక్ రఘురాం,లక్ష్మయ్య,చారి గారు. తొడసం దౌలత్ రావు రాదేశ్యం గారు పాల్గొన్నారు.

## కములుద్దీన్‌లో ఇందిరమ్మ ఇండ్లకు కొత్త కళ - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చొరవతో లబ్ధిదారుల గృహప్రవేశాల.



**వనపర్తి జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 25**వనపర్తి జిల్లా, ఖిల్లా ఘనపూర్‌లి: ఖిల్లా ఘనపూర్ మండలం కములుద్దీన్ గ్రామంలో పేదల సొంతింటి కల సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహాల్లోకి లబ్ధిదారులు శనివారం ఘనంగా గృహప్రవేశం చేశారు.
ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులను అభినందించారు. శుభ సందర్భంగా వారికి నూతన వస్త్రాలు అందజేసి, కొత్త జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ, “ఇది కేవలం ఇల్లు కాదు, పేదల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇండ్లతో రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతోంది. లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు” అని తెలిపారు.
గృహప్రవేశాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా పై హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలి..

- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో నిరంతర నీటి సరఫరా నిర్ధారించాలి..
- నాలుగు రోజుల్లో పెండింగ్ త్రాగునీటి సమస్యల పరిష్కరించాలి.
- జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 25**వేసవికాలంలో త్రాగునీటి కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హెల్ప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
శనివారం ఐడీఓసీ కార్యాలయం నుండి నిర్వహించిన జూమ్ సమావేశం ద్వారా భద్రాచలం పి.ఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలెక్టర్ వేసవిలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి మండలం, గ్రామంలో బోర్‌వెల్లు, చేతి పంపులు వంటి ప్రత్యామ్నాయ వనరులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే చేపట్టాలని స్పష్టం చేశారు.
మోటార్లలో లోపాలు తలెత్తినపుడు తక్షణమే మరమ్మతులు చేయడానికి అదనపు మోటార్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు.
జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయా ల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, గ్రామాల్లో చివరి దూర ప్రాంతాలకు కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్య తలెత్తిన వెంటనే గరిష్టంగా 24 గంటల్లోపు పరిష్కరించాలన్నారు.
మున్సిపల్ కమిషనర్లు ప్రతి వార్డులో ఉదయం నీటి సరఫరా సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.
అనంతరం మండలాల వారీగా త్రాగునీటి సమస్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గుత్తికొయ హ్యాబిటేషన్లలో సమస్యలు అధికంగా ఉన్నాయని గుర్తించి, వాటికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.
పాల్వంచలో 55, చర్లలో 54, దుమ్ముగూడెంలో 55 త్రాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యాచరణలో వాటిని ఎందుకు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారా? ఇంకా పనులు పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు.
నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేస్తూ, నాలుగు రోజుల్లోపే అన్ని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు. రానున్న మూడు నెలలు అత్యంత కీలకమని , ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.
జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## మంత్రి అయినా మట్టిని మరిచిపోలేదు ట్రాక్టరతో తోదుక్కి దున్నిన మంత్రి జూపల్లి.



**వనపర్తి జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 25** ఖరీఫ్ సన్నద్ధతలో రైతులకు ఉత్సాహం నింపిన పర్యాటక శాఖ మంత్రి.
రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం రైతు అవతారమెత్తారు. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో కొల్లాపూర్ మండలంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ దుక్కి దున్నారు.
మంత్రి హోదాలో ఉన్నా పొలం పనులకు దూరం కాలేదని ఆయన నిరూపించారు. విత్తనాలు వేసేందుకు నేలను సిద్ధం చేస్తూ తోటి రైతుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "మంత్రినైనా రైతు కష్టం నాకు తెలుసు. రైతు దేశానికి వెన్నెముక. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ కంచం ద్రౌపది.




**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 25 ప్రతినిధి.**మత్కేపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, ఎండ తీవ్రత దృశ్య కూలీలు పనిచేసే చోట టెంట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పనిచేయాలని తెలియజేయడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కంచం కోటేశ్వరరావు , యూత్ సభ్యులు నర్సింశెట్టి చలమయ్య , ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.?

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ కంచం ద్రౌపది.




**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 25 ప్రతినిధి.**మత్కేపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, ఎండ తీవ్రత దృశ్య కూలీలు పనిచేసే చోట టెంట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పనిచేయాలని తెలియజేయడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కంచం కోటేశ్వరరావు , యూత్ సభ్యులు నర్సింశెట్టి చలమయ్య , ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన, గ్రామ సర్పంచ్



**పెన్ సత్తా, ఏప్రిల్ 25** చేగుంట మండలం బోనాల గ్రామంలో సరిత,రమేష్ దంపతుల,గృవా ప్రవేశం లో రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి,గృహ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పేదలకు సహాయపడి నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం ప్రారంభోత్సవ కార్యక్రమంలో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,గ్రామ సర్పంచ్ సుకన్య , హోసింగ్ ఏ ఈ రియాజద్దీన్,గ్రామ పంచాయతీ సెక్రటరీ రేణుక ,ఉపసర్పంచ్ నాగరాజు ,తో కలిసి ప్రారంభించారు,ఈ కార్యక్రమం లో ,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్,ఎఎంసి డైరెక్టర్లు అన్నం ఆంజనేయులు,మోజమిల్, స్టాలిన్ నర్సిములు,మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు దండు శంకర్, రాంచంద్రం,,గ్రామ అధ్యక్షులు పుల్ల రమేష్, ఉపాధ్యక్షులు సంతోష్, సినియర్ నాయకులు సంతోష్ యాదవ్,వార్డు సభ్యులు,భూపతి, నరేష్,,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఓపెనింగ్ కార్యక్రమం



**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 25**జగన్నాధపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో చలివేంద్రం రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేసిన గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న
ఈ కార్యక్రమానికి. మత్తేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. గ్రామ ఉపసర్పంచ్ అలవాల శ్రీదేవి. గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణమాచారి. వార్డు సభ్యుల తోటకూరి హరీష్ . గ్రామ పెద్దలు తోటకూరి నాగేశ్వరావు. తాళ్లూరి రమేష్. మండేపూడి కిషన్ రావు. మండేపూడి విజయ్. అలవాల నాగేశ్వరావు. గుడిపూడి నరసింహారావు. బండారుపల్లి రంగారావు. కాశీ మాల శ్రీను. గమ్మిడి ప్రసాద్. కాశీ మాల గోపి. కొండ. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజుకు చేరిన భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు



**వరంగల్ పెన్ సత్తా, ఏప్రిల్ 25**వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి గం॥ 4-00లకు నిత్యాహ్నికం నిర్వహించిన తదుపరి చతు: స్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి గంధోత్సవం, సాయంకాలం సాలభంజిక వాహనం పై అమ్మవారిని సామ్రాజ్యలక్ష్మిగా అలంకరించి ఊరేగింపు జరిపారు. అమ్మవారికి చందనోత్సవం జరుపడం వల్ల భక్తులకు శ్వాసకోశ సంబంధమైన చర్మ సంబంధమైన ఏలాంటి రుగ్మతలు ఉండవు. సాలభంజిక వాహనం మీద 32 మంది దేవకన్యలు వేసే ప్రశ్నల వర్షానికి ప్రత్యుత్తరమిస్తూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తన సర్వజ్ఞత్వాన్ని తెలుపుతుంది. సాలభంజిక వాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శిస్తే సకల శక్తులు సమకూరుతాయి. విద్యా, ఐశ్వర్యం, పరాక్రమం, అధికారం అన్నీ సమకూరుతాయి. సామ్రాజ్యైశ్వర్యం కలుగుతుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, చల్లని త్రాగునీరు, అమ్మవారి దర్శనం తదితర ఏర్పాట్లను ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత, చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీమతి గాండ్ల స్రవంతి, శ్రీ ఓరుగంటి పూర్ణచందర్, శ్రీ తొగరు క్రాంతి, శ్రీ జారతి వెంకటేశ్వర్లు, శ్రీ అనంతుల శ్రీనివాస్, శ్రీ మూగా శ్రీనివాస్ రావులు పర్యవేక్షించారు.
ఈ రోజు కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఆలయానికి విచ్చేసిన మున్నూరుకాపు సంఘం సభ్యులు వందలాదిగా వరంగల్ జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీ కటకం పెంటయ్యగారి నేతృత్వంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు శ్రీ గోపాల నవీన్ రాజ్ లు మేళతాళాలతో పట్టుచీరలు, పూజాద్రవ్యాలు, పూలు, పండ్లు, పసుపు, కుంకుమలు అమ్మవారికి సమర్పించి పూజాదికములు నిర్వహించి అభిషేకములు నిర్వహింపజేశారు. నారీమణులు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించిన అనంతరం 2000 మంది భక్తులకు మహాన్నదానం శ్రీ గోపాల నవీన్ రాజ్ దాతగా వ్యవహరించి నిర్వహించారు. ఈ రోజు కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం ప్రముఖులలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ గైనేని రాజన్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండ దేవయ్య, శ్రీ జారతి వెంకటేశ్వర్లు శ్రీ తొగరు క్రాంతి శ్రీ మూగ శ్రీనివాసరావు, శ్రీ మణికొండ వెంకటేశ్వర్లు, శ్రీ కొండూరి వినోద్ కుమార్, శ్రీ మీసాల ప్రకాష్, శ్రీ మూలా రాంమూర్తి, కార్పోరేటర్లు శ్రీ ప్రవీణ్, శ్రీ ముస్కుమల్ల అరుణ-సుధాకర్, పల్లం పద్మ-రవి, శ్రీ కేడల పద్మ- జనార్ధన్, శ్రీ పగడాల సతీష్, శ్రీ బత్తుల నవీన్, శ్రీ కనుకుంట్ల రవికుమార్, శ్రీబక్కి రాజ్ కుమార్, శ్రీ పాటి శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.
సాయంకాలం అమ్మవారి సాలభంజిక సేవ బంజార సమాజం ఆచార్య అజ్మీరా సీతారం నాయక్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆధ్వర్యవమున నిర్వహించబడింది.
ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో కుడా చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రాం రెడ్డి దంపతులు తదితరులున్నారు. పూజానంతరం కుడా చైర్మన్ దేవాలయం చుట్టూ నిర్మాణం జరుగుచున్న మాడవీధుల పురోగతిని శ్రీ అజిత్ రెడ్డి, భీంరావులను ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు శ్రీ శ్రవణ్ కుమార్ రెడ్డి, పూర్ణచందర్, శ్రీమతి గాండ్ల స్రవంతి, శ్రీ బింగి సతీష్ తదితరులున్నారు.

## కీర్తిశేషులు రేపాక పూలాదేవి గారి దిశదినకర్మలో పాల్గొన్న ప్రముఖులు మండల నాయకులు జిల్లా నాయకులు.

**వలిగొండ మండలం పెన్ సత్తా, ఏప్రిల్ 25** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న రెడ్లరేపాక గ్రామానికి గ్రామ అభివృద్ధి ప్రదాత కీర్తిశేషులు పూలాదేవి గారు అనారోగ్యం చేత పరమపదించినారు.
వారి దిశ దినకర్మ స్వగ్రామం రెండ్లరేపాకాలో ఘనంగా వారి కుటుంబ సభ్యులు రేపాక ప్రదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని పెద్దకర్మ నిర్వహించినారు.
ఈ కార్యక్రమంలో వలిగొండ మండల రిపోర్టర్లు మండల నాయకులు జిల్లా నాయకులు ప్రముఖులు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి తెలిపినారు .







# పోస్టాఫీస్ అదిరిపోయే స్కీమ్: నెలకు రూ.10 వేలు దాచుకుంటే రూ.7 లక్షలు మీ సొంతం

: భవిష్యత్తు అవసరాల కోసం.. రూపాయి రూపాయి కూడబెట్టుకునే చేయాలనుకునే మధ్యతరగతి ప్రజలకు పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్స్ ఎప్పుడూ ఒక భరోసానే. ముఖ్యంగా రిస్క్ లేకుండా.. ప్రభుత్వ గ్యారెంటీతో భారీ లాభాలను అందించే పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ ఇప్పుడు ఇన్వెస్టర్లను బాగా ఆకర్షిస్తోంది. నెలకు చిన్న మొత్తంతో మొదలుపెట్టి.. ఐదేళ్లలో లక్షల రూపాయలను ఎలా వెనకలేసుకోవచ్చో ఇప్పుడు తెలుసుకోండి ఇన్వెస్టర్స్..సాధారణంగా ఫిక్స్డ్ డిపాజిట్ అంటే ఒకేసారి పెద్ద మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలి. కానీ అందరికీ అది సాధ్యం కాదు. అందుకే తక్కువ పొదుపు-ఎక్కువ లాభం అనే సూత్రంతో =ఐ పనిచేస్తుంది. ప్రతి నెలా మీ ఆదాయం నుంచి ఒక నిర్ణీత మొత్తాన్ని పక్కన పెట్టి పోస్టాఫీసులో జమ చేయడమే ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. కేంద్ర ప్రభుత్వ భరోసా ఉండటంతో మీ డబ్బుకు పూర్తి రక్షణ ఉంటుంది.

**నెలకు రూ.10వేలు ఇన్వెస్ట్ చేస్తే..**

స్కీమ్ మ్యాజిక్ ఏమిటంటే.. కాంపౌండ్ ఇంట్రెస్ట్. ప్రస్తుతం ఏప్రిల్-జూన్ 2026 క్వార్టర్ పోస్టాఫీస్ =ఐ పై ఏడాదికి 6.7% వడ్డీ అందించబడుతోంది. ఎవరైనా ఇన్వెస్టర్ ప్రతి నెలా రూ.10వేలు చొప్పున 5 ఏళ్ల పాటు జమ చేస్తే మట్నొత్తం రూ.6 లక్షలు అవుతుంది. దీనికి వడ్డీ రూపంలోనే రూ. లక్షా13వేల 659 అదనంగా లభిస్తుంది. అంటే 5 ఏళ్ల గడువు ముగిశాక మీ చేతికి ఏకంగా రూ. 7లక్షల 13వేల 659 అందుతాయి. అయితే రూ.100 కనీస పెట్టుబడితో కూడా ఈ రికరింగ్ డిపాజింట్ ఖాతాను ఓపెన్ చేయట్నచ్చు.

**అత్యవసరమైతే అప్పు కూడా..**

ఈ స్కీమ్‌లో మరో అద్భుతమైన ఫీచర్ ఉంది. మీరు ఖాతా ప్రారంభించి ఏడాది గడిచిన తర్వాత.. మీ డిపాజిట్ మొత్తంలో 50% వరకు రుణం పొందే అవకాశం ఉంటుంది. అకస్మాత్తుగా ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ వచ్చినా లేదా పిల్లల ఫీజులు కట్టాల్సి



వచ్చినా ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడుతుంది. అలాగే ఐదేళ్ల తర్వాత మీకు కావాలంటే మరో 5 ఏళ్ల కాలానికి స్కీమ్ పొడిగించుకోవచ్చు.

**ఎవరికి ఇది బెస్ట్ ఛాయిస్?**

జీతం వచ్చే ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, తమ నెలవారీ ఖర్చులు పోను కొంత మొత్తాన్ని భవిష్యత్తు కోసం దాచుకోవాలి అనుకునేవారికి ఇది సరైన మార్గం. ముఖ్యంగా పిల్లల ఉన్నత చదువులు, పెళ్లిళ్లు లేదా సొంత ఇల్లు కట్టుకోవాలనే లక్ష్యం ఉన్నవారికి =ఐ ఒక గొప్ప ఫైనాన్షియల్ టూల్.

**ఖాతా తెరవడం ఎలా?**

సమీపంలోని పోస్టాఫీసులో అకౌంట్ ఓపెన్ చేయట్నచ్చు. దీనికోసం మీ ఫోటో, పాన్ కార్డ్, ఇతర గుర్తింపు పత్రాలు ఉంటే సరిపోతుంది. అయితే గుర్తింపు కోసం అవసరమైన పత్రాలను సమర్పించేటప్పుడు వ్యక్తిగత వివరాలను జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రతి నెలా సమయానికి డబ్బు జమ చేయడం మర్చిపోవద్దు.. లేదంటే పెనాల్టీ పడే అవకాశం ఉంటుంది.

# ముంబై లగ్జరీ ప్రాపర్టీ మార్కెట్ జోరు.. రూ.221 కోట్లకు అమ్ముడైన ఐకానిక్ లీలా బంగ్లా

ముంబై రియల్ ఎస్టేట్ మార్కెట్ అంటేనే విలాసానికి మారుపేరు. ముఖ్యంగా సముద్ర ముఖద్వారం వైపు ఉండే బంగ్లాలకు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. తాజాగా జుహు తారా రోడ్‌లోని ఐకానిక్ 'లీలా బంగ్లా' కళ్లు చెదిరే ధరకు అమ్ముడై ముంబై రియల్ ఎస్టేట్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. దాదాపు 7 దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ హెరిటేజ్ ప్రాపర్టీ ఏకంగా రూ.221 కోట్లకు చేతులు మారింది.

ఈ బంగ్లా కేవలం ఒక కట్టడం మాత్రమే కాదు. ముంబైలోని అరుదైన 'ఆర్ట్ డెకో' నిర్మాణ శైలికి నిదర్శనం. గ్రేడ్ ××దీ హెరిటేజ్ హోదా కలిగిన ఈ భవనం 1,355 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. గ్రౌండ్ ప్లస్ వన్ ఫ్లోర్ నిర్మాణంతో దాదాపు 8,480 చదరపు అడుగుల బిల్డప్ ఏరియాను కలిగి ఉన్న ఈ ప్రాపర్టీలో.. 5,000 చదరపు అడుగుల గార్డెన్.. 2,500 చదరపు అడుగుల టెర్రస్ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి.నానావతి మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన గౌతమ్ నానావతి ఫ్యామిలీ ఈ ప్రాపర్టీకి యజమానిగా ఉండేది. దీనిని ప్రఖ్యాత మహేష్ నోటందాస్ జ్యువెలర్స్ గ్రూప్‌కు చెందిన నోటందాస్ రియల్టీ దక్కించుకుంది. ఈ డీల్‌లో భాగంగా నోటందాస్ డైరెక్టర్లు, తండ్రీకొడుకులైన మహేష్



జగ్వాని, హర్ష్ జగ్వాని ఈ భారీ లావాదేవీని పూర్తి చేశారు.
ముంబై వెస్ట్రన్ సబర్బ్స్‌లో ఇలాంటి స్టాండలోన్ ప్రాపర్టీలు లభించడం చాలా అరుదు. అందుకే హెరిటేజ్ నిబంధనల వల్ల కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ, వీటి కోసం అటు డెవలపర్లు, ఇటు సంపన్న వ్యాపారవేత్తలు
భారీగా పోటీ పడుతుంటారు. తాజా డీల్ ముంబైలోని లగ్జరీ ప్రాపర్టీలకు సంపన్నుల నుంచి ఉన్న విపరీతమైన డిమాండ్‌ను మరోసారి నిరూపించింది.

# సంపన్నుల నయా అడ్డాగా న్యూజిలాండ్.. గోల్డెన్ వీసాకు భారీగా పెరిగిన క్రేజ్






**హైదరాబాద్** : న్యూజిలాండ్ అంటే కేవలం పచ్చని ప్రకృతి, ప్రశాంతమైన లైఫ్ స్టైల్ మాత్రమే కాదు.. ఇప్పుడు అది ప్రపంచ కుబేరులకు సరికొత్త ఇన్వెస్ట్మెంట్ అడ్డాగా మారింది. అగ్రరాజ్యాలైన అమెరికా, చైనా నుంచి సంపన్న వ్యాపారవేత్తలు ఈ దేశం వైపు క్యూ కడుతున్నారు. దీనికి ప్రధాన కారణం న్యూజిలాండ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాక్టివ్ ఇన్వెస్టర్ ప్లస్ అనే 'గోల్డెన్ వీసా' ప్రోగ్రామ్. కేవలం ఒక్క ఏడాదిలోనే ఈ స్కీమ్ ఊహించని స్థాయిలో ఏకంగా 2.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించి ప్రపంచవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది.

**డబ్బుకు విలువిచ్చే 'గోల్డెన్' అవకాశం..**

న్యూజిలాండ్ తన ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు, స్థానిక వ్యాపారాల్లోకి పెట్టుబడులను తీసుకురావడానికి ఈ పథకాన్ని గత ఏడాది సమూలంగా ప్రక్షాళన చేసింది. ఇప్పటికే 1.49 బిలియన్ల న్యూజిలాండ్ డాలర్ల పెట్టుబడులు దేశంలోకి రాగా.. మరో 2.415 బిలియన్ల న్యూజిలాండ్ డాలర్ల పెట్టుబడులు పైప్‌లైన్‌లో ఉన్నాయి. ఈ క్రేజ్ ఎంతలా ఉందంటే.. కేవలం 659 అప్లికేషన్ల ద్వారానే సుమారు 2,155 మంది ఈ వీసా కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 2025 నుంచి నిబంధనలను సడలించడంతో ఈ జోరు మరింత పెరిగింది. ఈ గోల్డెన్ వీసా పొందాలనుకునే వారికి ప్రభుత్వం రెండు ప్రధాన మార్గాలను. ఒకటి నేరుగా స్థానిక కంపెనీల్లో లేదా ఫండ్లలో 5 మిలియన్ల న్యూజిలాండ్ డాలర్ల పెట్టుబడి పెట్టాలి. దీని కాలపరిమితి మూడేళ్లు. ఇక రెండో మార్గం.. బాండ్లు లేదా ఇతర ఆస్తుల్లో 10 మిలియన్ల న్యూజిలాండ్ డాలర్లను 5 ఏళ్ల పాటు పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే వీసా పొందాలంటి ఇంగ్లీష్ భాషా పరీక్ష అవసరం లేకపోవటమే. అప్లై చేసేవారు తమ జీవిత భాగస్వామితో పాటు 24 ఏళ్ల లోపు పిల్లలను కూడా తీసుకెళ్లవచ్చు. అక్కడ నివసించడానికి, పని చేయడానికి, చదువుకోవడానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది.

**క్యూ కడుతున్న అగ్రరాజ్యాలు..**

న్యూజిలాండ్ అందిస్తున్న గోల్డెన్ వీసా కోసం పోటీ పడుతున్న దేశాల జాబితా ఆసక్తికరంగా ఉంది. అత్యధికంగా అమెరికా నుంచి 234 అప్లికేషన్లు రాగా.. చైనా 108 అప్లికేషన్లతో రెండో స్థానంలో ఉంది. ఇక స్విట్జర్లాండ్, నెథర్లాండ్స్, కెనడా, ఫ్రాన్స్, రష్యా, హాంకాంగ్, తైవాన్, జర్మనీ దేశాల ధనవంతులు కూడా న్యూజిలాండ్‌లో సెటిల్ అవ్వడానికి ఆసక్తి చూపుతున్నారు. భారత్ నుండి కూడా ఈ రేసులో అడుగులు పడ్డాయి. చిన్న పరిశ్రమలకు పెట్టుబడులు అందించడం ద్వారా ఉపాధి కల్పనను పెంచడమే తమ లక్ష్యమని ఇమ్మిగ్రేషన్ మంత్రి ఎరికా స్టాన్‌ఫోర్డ్ పేర్కొన్నారు. మొత్తానికి, న్యూజిలాండ్ తన "గోల్డెన్ వీసా"తో ప్రపంచ సంపదను తనవైపు తిప్పుకుంటూ ఆర్థిక వృద్ధిలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది.

## 3 ఏళ్లు హెచ్1బి వీసాల జారీ రద్దు.. కొత్త బిల్లు తీసుకొస్తున్న ట్రంప్ పార్టీ




అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించి సెటిల్ అవ్వాలనుకునే భారతీయులకు.. ముఖ్యంగా తెలుగు యువతకు ఒక గట్టి ఎదురుదెబ్బ తగిలే సూచనలు కనిపిస్తున్నాయి. హెచ్-1బి వీసా ప్రోగ్రామ్‌ను 3 ఏళ్ల పాటు పూర్తిగా నిలిపివేస్తూ.. ఆ తర్వాత కఠినమైన నిబంధనలతో పునరుద్ధరించాలని కోరుతూ రిపబ్లికన్ పార్టీకి చెందిన ఎంపీలు అమెరికా కాంగ్రెస్‌లో ఒక కీలక బిల్లును ప్రవేశ పెట్టడం ఇప్పుడు అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది.

**ఏమిటీ 'ఎండ్ హెచ్-1బి వీసా అబ్యూస్ యాక్ట్ 2026'?**

రిపబ్లికన్ ఎంపీ ఎలి క్రేన్ నేతృత్వంలో "End H-1B Visa Abuse Act of 2026" పేరుతో ఈ బిల్లును తీసుకొచ్చారు. అమెరికన్ కార్పొరేట్ సంస్థలు స్థానిక నిపుణులకు బదులు తక్కువ జీతానికే వచ్చే విదేశీయులను నియమించుకుంటున్నాయని, దీనివల్ల అమెరికన్ల ఉపాధి దెబ్బతింటోందని ఈ బిల్లు వాదిస్తోంది. ఈ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే మూడేళ్ల పాటు వీసాల జారీని ఆపాలని బిల్లు ప్రతిపాదించింది.

బిల్లులోని అత్యంత కఠినమైన ప్రతిపాదనలు:

ఈ బిల్లు చట్టంగా మారితే హెచ్-1బి వీసా విధానం రూపురేఖలే మారిపోతాయి. ప్రధానమైన మార్పులు ఇవే:

**కోటా తగ్గింపు:** ప్రస్తుతం ఏడాదికి ఇస్తున్న 65,000 వీసాలను ఏకంగా 25,000కు తగ్గించాలని ప్రతిపాదించారు.

మరిన్ని కనుగొనండి

కనీస వేతనం 2 లక్షల డాలర్లు: హెచ్-1బి వీసా పొందాలంటే ఏడాదికి కనీసం 2 లక్షల డాలర్లు అంటే మన కరెన్సీలో సుమారు రూ. కోటి 67 లక్షల జీతం ఉండాలి. ఇది ప్రస్తుతం ఉన్న వేతనాల కంటే చాలా ఎక్కువ.

**లాటరీ రద్దు:** ప్రస్తుతం ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, అత్యధిక జీతం ఇచ్చే వారికే వీసాలు కేటాయించాలని సూచించారు.

డిపెండెంట్లు, గ్రీన్ కార్డ్‌పై నిషేధం: వీసా పొందిన వారు తమ కుటుంబ సభ్యులను వెంట తీసుకురాకూడదని, అలాగే హెచ్-1బి నుండి నేరుగా గ్రీన్ కార్డ్‌కు మారడాన్ని నిషేధించాలని బిల్లు పేర్కొంది.

OPT **రద్దు:** విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను కూడా రద్దు చేయాలని కోరారు.

**భారతీయులపై ప్రభావం:**

హెచ్-1బి వీసాల ద్వారా అత్యధికంగా లబ్ధి పొందుతున్నది భారతీయులే. ముఖ్యంగా ఐటీ, ఇంజనీరింగ్ రంగాల్లో నిపుణులు ఈ వీసాల పైనే అమెరికా వెళ్తుంటారు. థర్డ్ పార్టీ స్టాఫ్ కన్సల్టెన్సీలు హెచ్-1బి ఉద్యోగులను నియమించుకోకుండా నిషేధించాలనే ప్రతిపాదన భారతీయ ఐటీ రంగానికి పెద్ద దెబ్బ కానుంది.

అమెరికన్ కార్పొరేట్ సంస్థలు ఈ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నప్పటికీ, రిపబ్లికన్ ఎంపీలు మాత్రం "అమెరికా ఫస్ట్" నినాదంతో ముందుకు వెళు న్నారు. ఈ బిల్లు చట్టంగా మారితే అమెరికా వెళ్లాలని కలలు కంటున్న వేలాది మంది భారతీయుల డ్రీమ్స్ చివరికి కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.

## Paytm UPI సేవలు నిలిచిపోతాయా..? యూజర్లపై రిజర్వు బ్యాంక్ చర్యల ఎఫెక్ట్ ఇదే




పేటీఎం సంస్థపై రిజర్వ్ బ్యాంక్ తీసుకున్న సంచలన నిర్ణయం దేశీయ ఫిన్‌టెక్ రంగంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌ను రద్దు చేస్తూ ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేసింది. దీంతో పేటీఎం యూపీఐ అండ్ బిజినెస్ యూజర్లతో పాటుగా ఇన్వెస్టర్లలో గందరగోళం నెలకొంది. తమ యూపీఐ సేవలు పనిచేయవనే అనుమానంలో సామాన్యులు.. బిజినెస్ పేమెంట్స్ ఎలారా బాబు అంటూ వ్యాపారులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అందరి అనుమానాలను నివృత్తి చేసేందుకు పేటీఎం సంస్థ కీలక వివరణ ఇచ్చింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949లోని సెక్షన్ 22(4) ప్రకారం ఏప్రిల్ 24, 2026 నుంచి అమలులోకి వచ్చేలా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌ను ఆర్‌బీఐ రద్దు చేసింది. బ్యాంక్ వ్యవహారాలు డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని, పబ్లిక్ ఇంట్రెస్ట్‌కు వ్యతిరేకంగా యాజమాన్య తీరు ఉందని ఆర్‌బీఐ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ క్రమంలో బ్యాంక్ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేసి, దానిని మూసివేసేందుకు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు రిజర్వు బ్యాంక్ స్పష్టం చేసింది.

**యూజర్లపై ప్రభావం ఉంటుందా?**

పేటీఎం యాప్ వాడుతున్న కోట్లాది మంది వినియోగదారులకు కంపెనీ పెద్ద ఊరటనిచ్చింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ అనేది సపరేటుగా నిర్వహించబడుతున్న ఒక ప్రత్యేక సంస్థ అని.. దానితో తమ కోర్ బిజినెస్‌కు సంబంధం లేదని పేటీఎం తెలియజేసింది. అందువల్ల ఝ్రబ్ప్ ఖ్రా×, ాు= కోడ్, సౌండ్‌బాక్స్, కార్డ్ మెషీన్లు ఎప్పటిలాగే అంతరాయాలు లేకుండా పనిచేస్తాయని వెల్లడించింది. అలాగే పేటీఎం మనీ ద్వారా చేసే పెట్టుబడులకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేవని తెలియజేసింది. యూజర్లు ఆందోళన చెందకుండా తమ యూపీఐ సేవలను యథావిధిగా కొనసాగించవచ్చని కంపెనీ భరోసా ఇచ్చింది.

పేమెంట్స్ బ్యాంక్ లో తమకు ఎటువంటి డైరెక్ట్ మేనేజ్‌మెంట్ బాధ్యతలు కూడా లేవని పేటీఎం స్పష్టం చేసింది. 2024 మార్చి నాటికే ఆ బ్యాంక్‌లో ఉన్న పెట్టుబడులను కంపెనీ లెక్కల నుంచి తొలగించినందున, ప్రస్తుత లైసెన్స్ రద్దు వల్ల పేటీఎంపై అదనపు ఆర్థిక భారం పడదని వెల్లడించింది. ఇది కేవలం ఒక ప్రత్యేక సంస్థకు సంబంధించిన విషయమని, దీనిని పేటీఎం పేరెంట్ కంపెనీకి ఆపాదించవద్దని కోరింది.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily

# ఎడిటోరియల్

## తలసరి ఆదాయం 2026లో బంగ్లాదే పైచేయి కానుందా..?

ఆర్థిక వ్యవస్థలో అగ్రరాజ్యం అమెరికాను తలదన్నేలా భారత్ దూసుకుపోతోందని సందురపడుతున్న వేళ, అంతర్జాతీయ ద్రవ్యనిధి వెల్లడించిన గణాంకాలు మనలను కొంత ఆలోచనలో పడేస్తున్నాయి. పొరుగున ఉన్న చిన్న దేశం బంగ్లాదేశ్, తలసరి ఆదాయంలో భారత్‌ను మించిపోనుందన్న వార్త ఆర్థిక వర్గాల్లో చర్చనీయాంశమైంది. భారత్ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ, జనాభా ప్రాతిపదికన లెక్కించే 'తలసరి ఆదాయం' విషయంలో బంగ్లాదేశ్ గట్టి పోటీనిస్తోంది. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం, 2026-27 ఆర్థిక సంవత్సరం నాటికి బంగ్లాదేశ్ తలసరి జీడీపీ $2,911కు చేరుకోనుంది, అదే సమయంలో భారత్ తలసరి జీడీపీ $2,812 వద్దే నిలిచిపోనుంది. అంటే సగటు భారతీయుడి కంటే సగటు బంగ్లాదేశ్ పౌరుడు ఎక్కువ సంపాదిస్తున్నాడని ఈ గణాంకాలు చెబుతున్నాయి. గతంలో వరుసగా ఏడేళ్ల పాటు (2018 నుంచి 2025 వరకు) బంగ్లాదేశ్ ఈ విషయంలో భారత్ కంటే ముందుండడం, మధ్యలో భారత్ పుంజుకున్నా మళ్లీ బంగ్లాదేశ్ ముందడుగు వేయడం గమనార్హం.

**బంగ్లాదేశ్ పుంజుకుంటోందా..?**

బంగ్లాదేశ్ ఆర్థిక వృద్ధికి ప్రధానంగా ఆ దేశ ఎగుమతుల రంగం వెన్నుముకగా నిలుస్తోంది. ముఖ్యంగా రెడీమేడ్ దుస్తుల ఎగుమతుల్లో బంగ్లాదేశ్ ప్రపంచ వ్యాప్తంగా చైనా తర్వాత రెండో స్థానంలో ఉంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండడం, ఉత్పాదక రంగంపై వారు పెట్టిన శ్రద్ధ ఈ వృద్ధికి కారణమైంది. భారత రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే పతనం అవుతున్న తరుణంలో, బంగ్లాదేశ్ తన ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని సమర్థవంతంగా ఆర్జించగలుగుతోంది.

**భారత్‌కు ఎదురవుతున్న సవాళ్లు?**

భారత జీడీపీ మొత్తం విలువ పరంగా చాలా పెద్దదైనప్పటికీ, తలసరి ఆదాయంలో వెనుకబడేందుకు జనాభా ప్రధాన కారణం. దేశ సంపద పెరుగుతున్నా, అది అధిక జనాభాపై విస్తరించడం వల్ల సగటు ఆదాయం తక్కువగా కనిపిస్తోంది. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి పతనం భారత్ తలసరి ఆదాయాన్ని డాలర్ల రూపంలో లెక్కించినప్పుడు తగ్గించి చూపుతోంది. వ్యవసాయ రంగంపై ఆధారపడడం తగ్గించి, ఉత్పాదక రంగంలో బంగ్లాదేశ్ తరహాలో వేగం పెంచాల్సిన అవసరం భారత్‌కు ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

**ఇది తాత్కాలికమేనా?**

అయితే, ఈ గణాంకాలు కేవలం తలసరి ఆదాయానికి మాత్రమే పరిమితం. కొనుగోలు శక్తి సామర్థ్యం పరంగా చూస్తే భారత్ ఇప్పటికీ బంగ్లాదేశ్ కంటే చాలా మెరుగైన స్థితిలో ఉంది. అలాగే మౌలిక సదుపాయాలు, సాంకేతిక రంగం, అంతరిక్ష పరిశోధనల వంటి భారీ ప్రాజెక్టుల్లో భారత్ బంగ్లాదేశ్ కంటే ఎంతో ముందుంది. కానీ, సామాన్యుడి సగటు ఆదాయం పెరగడం అనేది దేశాభివృద్ధికి నిజమైన కొలమానం కాబట్టి, బంగ్లాదేశ్ సాధిస్తున్న ఈ వృద్ధిని భారత్ ఒక హెచ్చరికగా తీసుకోవాలి.

# రోజూ గుప్పెడు....

మనం ఆరోగ్యంగా ఉండటానికి.. సమతుల్య, పోషకాహారం చాలా అవసరం. మన శరీరానికి.. పోషకాలు సమృద్ధిగా అందాలంటే రోజూ కాసిని మొలకలు తినాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. మొలకలు పోషకాల స్టోర్ హౌస్. మొలకెత్తిన విత్తనాలు చూడటానికి చిన్నగా ఉండొచ్చు.. కానీ ఇవి చేసే మేలు అద్భుతం అని చెప్పొచ్చు. చాలామంది సలాడ్‌లు, శాండ్‌విచ్‌లు, స్టైర్-ఫ్రైస్‌లా చేసుకుని తీసుకుంటూ ఉంటారు. మొలకెత్తిన గింజల్లో విటమిన్స్, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిలో ఫైబర్, ప్రొటీన్, ఎంజైమ్‌లు కూడా అధికంగా ఉంటాయి. అదనంగా, మొలకల్లో విటమిన్ సి, ఫోలేట్, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. రోజూ గుప్పెడు మొలకలు తీసుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చో ఈ స్టోరీలో చూద్దాం.?బరువు తగ్గుతారు..మీరు వెయిట్ లాస్ అవ్వాలనుకుంటే.. మీ డైట్‌లో మొలకెత్తిన విత్తనాలు కచ్చితంగా చేర్చుకోండి. మొలకెత్తిన విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పని తీరును మెరుగుపరుస్తుంది. ఫైబర్ కడుపు నిండిన అనూభూతిని ఇస్తుంది. తద్వారా అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంటారు. అంతేకాదు, మొలకల్లో జింక్, ఇనుము, క్యాల్షియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరంలోని అన్ని అవయవాలకూ.. ఆక్సిజన్‌ను సక్రమంగా సరఫరా చేస్తాయి. జీర్ణక్రియకు మేలుజీవనశైలి మార్పులు, చెడు ఆహార అలవాట్ల కారణంగా.. ఈ రోజుల్లో చాలామంది మహిళలు హార్మోన్ల అసమతులత్యతో బాధపడుతున్నారు. అధికబరువు,



నెలసరి క్రమం తప్పడం, సంతానలేమి సమస్యలు ఎదురవుతున్నాయి. మీరూ హార్మోన్ అసమతుల్యతతో బాధపడుతుంటే.. పెసర్లు, రాగులూ, బొబ్బర్లు, రాజ్మా వంటివన్నీ కలగలిపి వాటితో పాటూ ఒక ఖర్జూరం కలిపి తీసుకుంటే మంచిది. ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది..మొలకలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి మిమ్మల్ని రక్షిస్తాయి. జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాలు రాకుండా అడ్డుకుంటాయి. మొలకల్లో బి గ్రూప్ విటమిన్లు మెండుగా ఉంటాయి. ఇవి ఆహారాన్ని శక్తిగా మార్చడానికి సహాయపడతాయి. మీ స్టామినాను పెంచుతాయి. గుండె ఆరోగ్యానికిమొలకల్లో పొటాషియం, ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఈ రెండూ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ పోషకాలు హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి తోడ్పడతాయి, గుండె సంబంధ సమస్యల ముప్పును తగ్గిస్తాయి.

# ఇలా తింటే ఆరోగ్యానికి మంచిది



ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు ఉండే బ్యాలెన్స్‌డ్ డైట్ తినాలి. ఆహారంలో తగినంత పీచు పదార్థాలు ఉండేలా చూసుకోవాలి. ఫైబర్ అనేది మన డైజెస్టివ్ సిస్టమ్ నుంచి ఎనర్జీ లెవెల్స్ వరకు ప్రతిదాన్ని ప్రభావితం చేస్తుంది, శరీరంలో చాలా సానుకూల మార్పులను తెస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఫైబర్స్ రెండు రకాలు. ఒకటి కరిగేది, మరొకటి కరగనిది. కరిగే ఫైబర్, మన డైజెస్టివ్ సిస్టమ్‌లో ఒక రకమైన జిగురులాగా పనిచేస్తుంది. ఇది ఆహారం డైజెస్ట్ అయ్యే వేగాన్ని తగ్గిస్తుంది. దీంతో ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. కరగని ఫైబర్, మలం వాల్యూమ్‌ను పెంచుతుంది. దీంతో మలం సులభంగా బయటకు వస్తుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. కరిగే ఫైబర్, శరీరం చక్కెరను శోషించుకునే వేగాన్ని తగ్గిస్తుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. ముఖ్యంగా షుగర్ వ్యాధి ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరం. కొలెస్ట్రాల్‌కు చెక్ : కరిగే ఫైబర్ కడుపులోని చెడు కొవ్వులను (రీణూ కొలెస్ట్రాల్) తొలగిస్తుంది. ఇది పొట్టలోని చెడు కొవ్వులతో కలిసిపోయి, వాటిని బయటకు పంపిస్తుంది. ఫలితంగా గుండె సమస్యలు రావు. ఫైబర్ కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాకు ఆహారంలా పనిచేస్తుంది. ఈ బ్యాక్టీరియా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది, శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గిస్తుంది. ఫైబర్ కడుపులోని హానికరమైన పదార్థాలను తొలగించి మలం సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుంది. ఫలితంగా, కొలన్ క్యాన్సర్ వచ్చే రిస్క్ తగ్గుతుంది. ఈ రకమైన ఫైబర్ వోట్స్, బీన్స్, పప్పులు, పండ్లలో లభిస్తుంది. కరగని ఫైబర్ నీటిలో కరగదు. ఇది గోధుమలు, కూరగాయలు, గింజల్లో ఉంటుంది. ఈ ఫైబర్‌లో సెల్యులోజ్, హెమిసెల్యులోజ్, లిగ్నిన్ వంటి మెయిన్ కాంపోనెంట్స్ ఉంటాయి. గోధుమలు, పండ్లు, కూరగాయలు, పప్పులు, గింజలు, విత్తనాల వంటి హోల్ ఫుడ్స్ ఎక్కువగా తినాలి. ఈ ఆహారాల్లో ఫైబర్ సహజంగా లభిస్తుంది. ఫైబర్ ఇన్‌టేక్‌ను ఒక్కసారిగా పెంచకూడదు. క్రమంగా పెంచితే కడుపుకు అలవాటు పడేందుకు సమయం లభిస్తుంది. ఫైబర్ సరిగ్గా పనిచేయాలంటే నీరు చాలా ముఖ్యం. నీరు తాగడం వల్ల మలబద్ధకం వంటి సమస్యలు రావు.

# ఒంటికి చల్లగా..

ఎండలు మండిపోతున్నాయి. అందరూ ఒంటికి చలువ చేసే ఆహార పదార్థాలు తినడానికి ఆసక్తి చూపిస్తుంటారు. కూల్‌డ్రింగ్స్ వంటివి చల్లగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి అత్యంత హానికరం. అందుకే ఈ కాలంలో మజ్జిగ, పెరుగు వంటివి ఎక్కువగా తీసుకుంటే మంచిది. అయితే వీటితో వెరైటీగా కొన్ని వంటకాలు కూడా చేసుకోవచ్చు.

ఈ వేసవిలో మన శరీరానికి కావల్సిన చల్లదనాన్ని ఇవ్వడంతో పాటు ఎంతో రుచిగా కూడా ఉంటాయి. అలాంటి కొన్ని రుచుల గురించి ఈ రోజు తెలుసుకుందాం...

పెరుగు దోస

**కావల్సిన పదార్థాలు:** పెరుగు - కప్పు, రవ్వ/బియ్యం పిండి -- కప్పు, నీరు - కప్పు, ఉప్పు - రుచికి సరిపడా, బేకింగ్ సోడా - టీస్పూన్.

**తయారు చేసే విధానం:** పెరుగు, రవ్వ, ఉప్పును నీటిలో కలిపి పదిహేను నిమిషాలు నానబెట్టాలి. నానిన ఆ మిశ్రమాన్ని మెత్తగా రుబ్బుకోవాలి. చివరగా బేకింగ్ సోడా కలిపి, పెనంపై మందపాటి దోసలుగా వేసి, నూనె/నెయ్యి వేసి రెండు వైపులా కాల్చాలి. కొంచెం పుల్లటి పెరుగు వాడితే దోసలు రుచిగా ఉంటాయి. అలాగే సన్నగా తరిగిన ఉల్లిగడ్డలు, పచ్చిమిర్చి, అల్లం, కొత్తిమీర కలిపితే రుచి ఇంకా బాగుంటుంది.

కొబ్బరి పెరుగు పచ్చడి

**కావాల్సిన పదార్థాలు:** పెరుగు - అర కప్పు, పచ్చికొబ్బరి ముక్కలు - అర కప్పు, నూనె - ఒకట్రెండు చెంచాలు, పచ్చిమిర్చి- మూడ్నాలుగు, అల్లం - చిన్న ముక్క, ఉప్పు- రుచికి సరిపడా.

**తయారీ విధానం:** స్టవ్ మీద కడాయిలో ఆయిల్ వేసి వేడి చేసుకోవాలి. నూనె లైట్‌గా వేడయ్యాక పచ్చిమిర్చి తుంపలు, అల్లం వేసుకుని దోరగా వేయించాలి. అవి వేగాక కట్ చేసి పెట్టుకున్న సన్నని పచ్చికొబ్బరి ముక్కలు వేసి రెండు మూడు నిమిషాల పాటు వేయించుకోవాలి. అలా వేయించుకున్నాక స్టవ్ ఆఫ్ చేసుకుని చల్లార్చుకోవాలి. అనంతరం మిక్సీ జార్ తీసుకుని చల్లారిన పచ్చికొబ్బరి మిశ్రమం వేసుకొని మెత్తని పేస్ట్‌లా మిక్సీ పట్టుకోవాలి. గ్రైండ్ చేసుకునేటప్పుడు అవసరమైతే ఒకట్రెండు టీస్పూన్ల వాటర్ వేసుకోవచ్చు. ఇప్పుడు ఒక వెడల్పాటి మిక్సింగ్ బౌల్ తీసుకుని అందులో గ్రైండ్ చేసుకున్న పచ్చికొబ్బరి మిశ్రమాన్ని వేసుకోవాలి. అందులో పెరుగు, రుచికి తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి. పెరుగు పచ్చడి కాస్త చిక్కగా ఉండాలనుకుంటే ఇలానే ఉంచి తాలింపు పెట్టుకోవాలి. ఒకవేళ పలుచగా కావాలనుకుంటే మాత్రం పెరుగులో కొద్దిగా వాటర్ యాడ్ చేసి కలుపుకోవాలి.

దహీ వడ

**కావల్సిన పదార్థాలు**: మినపవడలు -నాలుగు, గట్టి పెరుగు -- కప్పు, నీళ్లు - ముప్పావు కప్పు, అల్లం ముక్క - అర అంగుళం, పచ్చిమిర్చి - మూడు, కరివేపాకు - ఒక రెమ్మ, కొత్తిమీర - మూడు రెమ్మలు, ఆవాలు - అర టీ స్పూను, జీలకర్ర - అర టీ స్పూను, పసుపు - పావు టీస్పూను, ఎండుమిర్చి -ఒకటి, నూనె -- టేబుల్ స్పూను, ఇంగువ -చిటికెడు.

తయారి విధానం: గట్టి పెరుగులో నీళ్లు పోసి మరీ పల్చగా కాకుండా మరీ మందంగా లేకుండా పెరుగును బాగా గిలకొట్టి పక్కన పెట్టుకోవాలి. చిన్న కడాయిలో నూనె వేసి వేడి చేయాలి. నూనె కాగాక ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి వేసి చిటపటలాడే వరకు వేయించాలి. అల్లం తరుగు, కరివేపాకు, పసుపు, ఇంగువ వేసి కొద్ది సెకన్లు వేయించాలి. స్టవ్ కట్టేసి తాలింపును రెండు నిమిషాలు చల్లార నివ్వాలి. తర్వాత పెరుగలో వేసి బాగా కలపాలి. ముందుగా చేసి పెట్టుకున్న మినప వడలను పెరుగులో వేసి మునిగేలా నొక్కాలి. పైనకొత్తిమీర తరుగు చల్లి మూడు నాలుగు గంటల పాటు నాననివ్వాలి.

**బెండకాయ పెరుగు కర్రీ**

**కావల్సిన పదార్థాలు:** పెరుగు - రెండు కప్పులు, బెండకాయలు -పావు కేజీ, ఉల్లిగడ్డ - రెండు, కారం - టీస్పూను, పసుపు -- టీస్పూను, ధనియాల పొడి - టీస్పూను, జీలకర్రపొడి - టీస్పూను, ఆవాలు - టీస్పూను, కరివేపాకు - రెండు రెమ్మలు, పచ్చిమిర్చి - రెండు,

నూనె -సరిపడా, ఉప్పు - తగినంత.

కావల్సిన పదార్థాలు: స్టవ్‌పై పాన్‌పెట్టి రెండు టేబుల్ స్పూన్ల నూనె వేడి అయ్యాక ఉల్లిగడ్డ వేసి వేయించాలి. తర్వాత పొడవుగా తరిగిన బెండకాయలు వేసి చిన్నమంటపై వేయించాలి. పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్రపొడి, తగినంత ఉప్పు వేసి కలుపుకొని మరికాసేపు వేయించాలి. ఇప్పుడు పెరుగు వేసి బెండకాయ ముక్కలకు పట్టేలా కలుపుకోవాలి. ఐదు నిమిషాల పాటు వేయించి దింపుకోవాలి. స్టవ్‌పై మరో పాన్ పెట్టి కొద్దిగా నూనె వేసి వేడి అయ్యాక పచ్చిమర్చి, కరివేపాకు, ఆవాలు వేసి వేయించాలి. ఈ పోపు మిశ్రమాన్ని బెండకాయ కర్రీలో కలుపుకోవాలి. వేడి వేడిగా రోటీతో సర్వ్ చేసుకోవాలి.

# 265.. కొట్టిపడేశారు

**ఐపీఎల్‌లో పంజాబ్ ప్రకంపనలు**
**మరోసారి రికార్డు లక్ష్య ఛేదన**
**శ్రేయస్, ప్రభ్‌సిమ్రన్, ప్రియాంశ్ విధ్వంసం**
**కేఎల్ రాహుల్ 152 వృథా**



టీ20ల్లో 264 పరుగులు చేసిన ఏ జట్టయినా గెలుపు తమదే అని నిశ్చింతగా ఉంటుంది. 265 పరుగుల లక్ష్యం ముందు నిలిస్తే.. ఏ జట్టయినా ఓటమి ఖాయమని ముందే జావగారిపోతుంది. కానీ శనివారం దిల్లీ అంత స్కోరు చేసినా.. ప్రత్యర్థి జట్టు ఇన్నింగ్స్ మొదలయ్యాక ఆ జట్టుకు ఒక్క నిమిషమైనా ప్రశాంతత లేకపోయింది. కొండంత లక్ష్యం ముందున్నా పంజాబ్ కాస్తయినా కంగారు పడకుండా ఛేదించి పడేసింది. తాడిని తన్నేవాడుంటే, వాడి తలదన్నేవాడు ఇంకొకడన్నట్లు.. దిల్లీ బ్యాటర్లు వీరబాదుడు బాదితే, పంజాబ్ ఆటగాళ్లు నాటుకొట్టుడుతో అసాధ్యమనుకున్న ఛేదనను అలవోకగా పూర్తి చేశారు. తన పేరిటే ఉన్న ఐపీఎల్ అత్యధిక ఛేదన రికార్డును పంజాబ్ బద్దలుకొట్టి సంచలనం రేపింది. ఐపీఎల్ చరిత్రలోనే భారత్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించానన్న ఆనందాన్ని కేఎల్ రాహుల్‌కు నిలవనీయకుండా చేస్తూ... శ్రేయస్ అయ్యర్, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్య త్రయం పెను విధ్వంసంతో పంజాబ్‌కు సంచలన విజయాన్నందించారు.

ఐపీఎల్-19లో ఓటమి లేకుండా సాగిపోతున్న పంజాబ్ కింగ్స్‌కి బ్రేక్ పడుతుందనే అనుకుని ఉంటారు.. శనివారం దిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ ముగిశాక! కానీ 265 పరుగుల రికార్డు లక్ష్యాన్ని అలవోకగా ఛేదించి పడేసిన పంజాబ్.. సీజన్లో ఆరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. మొదట 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' కేఎల్ రాహుల్ (152 నాటౌట్; 67 బంతుల్లో 16x4, 9x6), మారథాన్ ఇన్నింగ్స్‌కు నితీశ్ రాణా (91; 44 బంతుల్లో 11x4, 4x6) మెరుపులు తోడవడంతో దిల్లీ 2 వికెట్లకు 264 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ప్రభ్‌సిమ్రన్ సింగ్ (76; 26 బంతుల్లో 9x4, 5x6), శ్రేయస్ అయ్యర్ (71 నాటౌట్; 36 బంతుల్లో 3x4, 7x6), ప్రియాంశ్ ఆర్య (43; 17 బంతుల్లో 2x4, 5x6) విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడడంతో లక్ష్యాన్ని పంజాబ్ 18.5 ఓవర్లలోనే 4 వికెట్లే కోల్పోయి ఛేదించింది.

**ఓపెనర్లే తేల్చేశారు..:** ఛేదనలో జట్టుకు ఎలాంటి ఆరంభం కావాలో అదే ఇచ్చారు ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్, ప్రియాంశ్ ఆర్య.ఆకిబ్ నబి బౌలింగ్‌లో ఇన్నింగ్స్ తొలి బంతినే ప్రియాంశ్ సిక్సర్‌గా మలిస్తే.. ఓవర్ చివరి బంతిని ప్రభ్‌సిమ్రన్ స్టాండ్స్‌లోకి పంపించాడు. ముకేశ్ వేసిన రెండో ఓవర్‌లోనూ ఇద్దరూ చెరో సిక్సర్ బాదేశారు. తర్వాత అక్షర్ పటేల్‌కు ప్రియాంశ్ రెండు సిక్సర్లు వడ్డించగా.. నబి వేసిన నాలుగో ఓవర్‌తో దిల్లీకి ఇక కష్టమే అని తేలిపోయింది. నోబాల్‌గా పడ్డ తొలి బంతికి సిక్స్ కొట్టిన ప్రభ్‌సిమ్రన్.. ఫ్రీహిట్‌నూ సిక్సర్‌గా మలిచాడు. ఈ ఓవర్లో ఇంకో రెండు సిక్సర్లు పడగా.. మొత్తం 27 పరుగులు వచ్చాయి. ఇక ముకేశ్ వేసిన ఆరో ఓవర్లో ఆరు బంతులకు ఆరు ఫోర్లు కొట్టేశాడు ప్రభ్‌సిమ్రన్. పవర్‌ప్లేలో స్కోరు 116/0కు చేరుకోవడంతో పంజాబ్ విజయానికి బలమైన పునాది పడింది. తర్వాత వరుస ఓవర్లలో ఓపెనర్లు ఔటవడంతో స్కోరు వేగం కొంచెం తగ్గింది. ప్రభ్‌సిమ్రన్‌ను ఔట్ చేసిన కుల్‌దీప్ (2/46).. కనోలీ (17)ని కూడా పెవిలియన్ చేర్చి దిల్లీలో ఆశలు రేపాడు. కానీ శ్రేయస్, నేహాల్ వధేరా జోడీ క్రీజులో నిలదొక్కుకుని, ఎదురుదాడి చేయడంతో మళ్లీ పంజాబ్ లక్ష్యం వైపు దూసుకెళ్లింది. 12 ఓవర్లకే స్కోరు 173కు చేరుకుంది. ఈ స్థితిలో అక్షర్ పటేల్ 13వ ఓవర్లో 4 పరుగులే ఇచ్చి పంజాబ్‌కు కాస్త బ్రేకులేశాడు. 15వ ఓవర్లో వధేరా (25; 15 బంతుల్లో 3x4, 1x6) వెనుదిరగ్గా.. వెంటనే శ్రేయస్ కూడా ఔటవ్వాల్సింది. కానీ రెండుసార్లు ఔటయ్యే ప్రమాదాన్ని తప్పించుకున్న అతను.. తర్వాత ఫోర్లు, సిక్సర్లతో చెలరేగి జట్టును గెలిపించాడు. శశాంక్ (19 నాటౌట్; 10 బంతుల్లో 2x4, 1x6) సైతం దూకుడుగా ఆడటంతో 7 బంతులుండగానే పంజాబ్ విజయం పూర్తయింది.

## ఇషాన్, అభిషేక్ విధ్వంసం... రాజస్థాన్ పై
# సన్‌రైజర్స్ సంచలన విజయం

- రాజస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్
- వైభవ్ సూర్యవంశీ విధ్వంసక శతకంతో రాజస్థాన్ భారీ స్కోర్
- భారీ లక్ష్య ఛేదనలో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ మెరుపు అర్ధశతకాలు
- 18.3 ఓవర్లలోనే 229 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన హైదరాబాద్



ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద పారించిన మరో ఉత్కంఠభరిత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ సంచలన విజయం సాధించింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం అందుకుంది. తొలుత రాజస్థాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (103) విధ్వంసక శతకంతో చెలరేగగా, రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం సన్‌రైజర్స్ బ్యాటర్లు ఇషాన్ కిషన్ (74), అభిషేక్ శర్మ (57) మెరుపు అర్ధశతకాలతో లక్ష్యాన్ని చిన్నదిగా మార్చేశారు. 229 పరుగుల భారీ లక్ష్యాన్ని హైదరాబాద్ జట్టు కేవలం 18.3 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 229 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తొలి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ (6) వికెట్ కోల్పోయి షాక్ తగిలింది. అయితే, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్, ఓపెనర్ అభిషేక్ శర్మతో కలిసి ఎదురుదాడికి దిగాడు. వీరిద్దరూ రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశారు. పవర్ ప్లే ఓవర్లను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. అభిషేక్ శర్మ 29 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 57 పరుగులు చేయగా, ఇషాన్ కిషన్ కేవలం 31 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 74 పరుగులు చేశాడు. ఈ జోడీ రెండో వికెట్‌కు కేవలం 55 బంతుల్లోనే 132 పరుగులు జోడించి విజయానికి బలమైన పునాది వేసింది. వీరిద్దరూ ఔటయ్యాక, హెన్రిచ్ క్లాసెన్ (29), నితీష్ కుమార్ రెడ్డి (18 బంతుల్లో 36) కీలక ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును విజయానికి చేరువ చేశారు. చివరి ఓవర్లలో ఒత్తిడి పెరిగినా, సలీల్ అరోరా (3 బంతుల్లో 8 నాటౌట్) ఒక సిక్సర్ కొట్టి మరో 9 బంతులు మిగిలి ఉండగానే జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, బ్రిజేష్ శర్మ చెరో రెండు వికెట్లు తీశారు.

# బద్ధ శత్రువుకి ఆ విషయంలో కంగన మద్ధతు





భారతీయ చలనచిత్ర పరిశ్రమలో నెపోటిజం అంశంపై కరణ్ జోహార్‌ను.. ఆయన శిష్యురాలు దీపికా పదుకోన్‌ను ఎప్పుడూ టార్గెట్ చేసే -క్వీన్- కంగనా రనౌత్.. ఈసారి అనూహ్యంగా తన పంథా మార్చుకుంది. ఇన్నాళ్లూ బద్ద వ్యతిరేకిగా ఉన్న దీపికా పదుకోన్‌కు కంగనా ఇప్పుడు గట్టి మద్దతుదారుగా నిలిచింది. రోజుకు కేవలం 8 గంటలు మాత్రమే పని చేయగలనని దీపిక తీసుకున్న నిర్ణయం వల్ల -కల్కి 2- , -స్పిరిట్- వంటి భారీ అవకాశాలను కోల్పోయిన నేపథ్యంలో కంగనా స్పందిస్తూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి.

గతంలో తామిద్దరం కలిసి ఒక బాలీవుడ్ సినిమా కోసం పనిచేసినప్పటి అనుభవాలను కంగనా ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో నిర్మాతలు తమను రోజుకు 12 గంటలు పనిచేయాలని కోరగా తాను మాత్రం 10 గంటల కంటే ఎక్కువ పనిచేయలేనని నిర్మొహమాటంగా చెప్పినట్లు వెల్లడించారు. కంగనా తీసుకున్న ఆ నిర్ణయాన్ని అప్పట్లో దీపికా పదుకోన్ ఎంతో ప్రశంసించారని.. అప్పటి నుండే పనివేళల విషయంలో తమ ఇద్దరి ఆలోచనలు ఒకేలా ఉన్నాయని కంగనా స్పష్టం చేశారు.దీపికా పదుకొనే నిర్ణయాన్ని సమర్థిస్తూ... ఒక తల్లిగా పసిబిడ్డ బాధ్యతలు ఉంటాయని కంగనా పేర్కొన్నారు. కేరీర్‌లో ఎంతో సాధించి ఉన్నత స్థితిలో ఉన్న దీపికా వంటి నటి తన పని షరతులను స్వయంగా నిర్ణయించుకునే హక్కును సంపాదించుకుందని అభిప్రాయపడ్డారు. పని ఒత్తిడి వల్ల వ్యక్తిగత జీవితం దెబ్బతినకూడదని.. ముఖ్యంగా తల్లులైన నటీమణులకు ఇటువంటి వెసులుబాటు కచ్చితంగా ఉండాలని కంగనా ముక్కుసూటిగా చెప్పారు.సినిమా రంగంలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న 12 గంటల పని సంస్కృతిని ఇకనైనా వదిలేయాలని కంగనా ఆకాంక్షించారు. ఈ రుద్దుడు ధోరణి వల్ల నటీనటులు- సాంకేతిక నిపుణులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలో పని ఒత్తిడి తగ్గాలని.. నటీనటులు కోరుకున్న పని వాతావరణంలో పనిచేస్తూనే విజయాలను సాధించే రోజులు రావాలని ఆమె ఆకాంక్షించారు.

దీపిక తీసుకున్న ఈ ముందడుగు ఇండస్ట్రీలో ఒక కొత్త మార్పుకు శ్రీకారం చుట్టాలని ఆమె కోరుకున్నారు. కంగనా రనౌత్ – దీపికా పదుకోన్ వంటి అగ్ర నటీమణులు పనివేళల విషయంలో గొంతు ఎత్తడం వల్ల సినిమా నిర్మాణ రంగంలో ఒక కొత్త చర్చ మొదలైంది. భారీ బడ్జెట్ చిత్రాల మేకర్స్ ఈ నిబంధనలను అంగీకరించకపోయినా..నటీనటుల మానసిక – శారీరక ఆరోగ్యం దృష్ట్యా పనివేళలను క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందని ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. కంగనా చూపిన ఈ మద్దతు.. సినిమా పరిశ్రమలో వృత్తిపరమైన సంబంధాలు .. హక్కుల పట్ల కొత్త దృక్పథాన్ని కలిగిస్తోంది.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com